# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి వారి

ఉగాది ప్రత్యేక సంచిక - మార్చి - ఏప్రిల్ 2019



**Telugu Jyothi**
March - April 2019

A Literary Magazine from
**Telugu Fine Arts Society**

NRITYA MADHAVI GROUP

Imparting Knowledge ... Comprehensively

# Nritya Madhavi Group

***Imparting Knowledge … Comprehensively***

*Kuchipudi dance lessons By* ***Guru Smt. Divya Yeluri***

*Founder/Artistic Director, Nritya Madhavi School Of Dance*

***Off: 732-902-2131,Cell:908-397-2681,Other:908-397-7914***

***Email: NrityaMadhavi@gmail.com***









Nritya Madhavi School of Dance

Where words fail, dance and music speak

**Congratulations**
**and**
**Best Wishes to**
**TFAS Ugadi**
**Celebrations**
**from**
**Nritya Madhavi**



***An Odyssey Of Cultural Entanglement***

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
9 Yardley Ct, Franklin Park, NJ 08823: http://www.tfas.net



**Board of Trustees 2018-2020**

**President**
**Sudhaker Uppala**
9 Yardley Ct,
Franklin Park, NJ 08823
(732) 491-6503
*president@tfas.net*

**Vice President**
**Ranga Madisetty**
5 Woodbury Ct,
Edison, NJ 08820
(732) 470-7055
*vicepresident@tfas.net*

**Secretary**
**Madhu Rachakulla**
14 Clemmens Ct
Edison, NJ 08820
(913) 220-9172
*secretary@tfas.net*

**Treasurer**
**Renu Tadepalli**
12 Mistflower Lane
Princeton Jn, NJ 08550
(732) 539-2848
*treasurer@tfas.net*

**Membership Services**
**Damu Gedala**
(856) 577-7112
*membership@tfas.net*

**Cultural & IT Services**
**Venu Yeluri**
(908) 397-7914
**Prameela Gopu**
(732) 670-6575
*events@tfas.net*
*it@tfas.net*

**Youth Services**
**Jyothi Gandi**
(732) 208-9599
*youth@tfas.net*

**Community Services**
**Usha Darisipudi**
(732) 718-4184
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri (Chair)**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor




## అధ్యక్షుని కలం నుండి...

తెలుగు కళా సమితి సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ ఉగాది శుభాకాంక్షలు. వసంత మాసానికి ఆహ్వానం, ఆరు రుచుల అద్భుత కలయికతో పచ్చడి, పచ్చదనం, భానుడి వెచ్చదనం – ఉగాది అంటే ఒక కమ్మని అనుభూతి.

ఈ ఉగాదిని మనందరం కలిసి మరింత ఉత్సాహంగా జరుపుకోవాలని, ఏప్రిల్ 20వ తేదీ నాడు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ప్రాంతీయ కళాకారుల చక్కటి ప్రదర్శనలతో మన సంస్కృతిని మీకు అందిస్తున్నాము. అలాగే ప్రముఖ టాలివుడ్ గాయకులు రోహిత్ (Indian Idol runner up), గాయనీ మణులు శృతి, గాయత్రి తమ గాన మాధుర్యంతో మిమ్మల్ని అలరించడానికి మన ముందుకు వస్తున్నారు. ప్రఖ్యాత mimicry & ventriloquism కళాకారుడు శ్రీ రమేష్ మల్లం గారు తన ప్రతిభతో మిమ్మల్ని సమ్మోహన పరచబోతున్నారు. 40 సంవత్సరాలుగా వెండి తెరపై తన నటనతో తెలుగు వారి హృదయంలో నిలిచిన శ్రీ సుమన్ గారు, ప్రత్యేక అతిథిగా రావడం సంతోషకరమైన విషయం.

జనవరిలో జరిగిన సంక్రాంతి సంబరాలకు వచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న పిన్నలకు, పెద్దలకు అభినందనలు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తోడ్పడ్డ స్వచ్ఛంద సేవకులకు, కార్యవర్గానికి కృతజ్ఞతలు. సంక్రాంతి సంబరాలపై ఒక ప్రత్యేక నివేదిక ఈ సంచికలో పొందుపరచబడింది.

అలాగే మార్చి 31న జరిగిన త్రిమూర్తి డే కర్ణాటక సంగీత ఉత్సవాలకు అధిక సంఖ్యలో కళాకారులు, కళారాధకులు రావడం ముదావహం. ఈ కార్యక్రమం చక్కగా జరగడానికి ముఖ్యకారకులు అయిన శ్రీమతి సీమంతిని గారికి, శ్రీమతి ప్రభా రఘునాథ్ గారికి ధన్యవాదాలు.

తెలుగు జ్యోతిని పునరుద్ధరించడం ఒక ఎత్తు అయితే దానిని ముందుకు తీసుకు వెళ్ళడం మరొక ఎత్తు. ఇది పునరుద్ధరించిన తరువాత వచ్చిన మూడవ సంచిక (ముద్రణలో వస్తున్న రెండవ సంచిక). ఇది ఇలాగే ముందుకు సాగాలి అంటే దాతల సహకారం, రచయితల సహాయం చాలా ముఖ్యం. మరి మీరంతా మాకు తోడ్పడుతారని నా విశ్వాసం.

మీ విమర్శలని, సలహాలని పంపించాలని నా మనవి.

మీ

అనంత సుధాకర్ ఉప్పల

అధ్యక్షులు, తెలుగు కళా సమితి

# Thanks to all our supporters



Grand Sponsor

# Thanks to all our Media Partners

# సంపాదకీయం



ఇటీవలి కాలంలో ఎక్కడికెళ్ళొచ్చినా, ఎవఱికి ఫోన్ చేసినా, ఏంచేసినా నిమిషాలల్లోపల ఫోన్ టింగ్ మనడం ఒక విమర్శన ప్రశ్నావళి (survey questionnaire) రావడం పరిపాటి ఐపోయింది.

ఏంవండీ మేమందించిన సేవలెలా ఉన్నాయి: బావుంది బావులేదు అంటే చాలదు,1 నుండి 10 దాకా మార్కులివ్వాలి.

మఱి సేవలందించిన మా ఉద్యోగి సంగతేమిటి: 1 నుండి 10 దాకా

ఇది బావుందా అది బావుందా, మఱోటి బావుందా

అది ఎంత బావుంది: 1 నుండి 10 దాకా

ఇది ఎంత బావుంది: 1 నుండి 10 దాకా

హోలు మొత్తం ఎంత బావుంది: 1 నుండి 10 దాకా

ఈ ప్రశ్నావళి అనంతం.

బాగోలేక పోతే మేమే చెప్తాం కదా, ఎందుకీ కొల్లేటి చాంతాడు లాగా ప్రశ్న పరంపరలూ అని విసుక్కున్నా పని జఱగదు. ఆ మార్కులిచ్చేదాకా జ్ఞాపికలు (reminders) వస్తూనే ఉంటాయి. అన్నింటికీ పది మార్కులిచ్చేసి పీడ వదిలించుకుందామనుకుంటే, చాలా బావుందండీ, అలాగైతే మమ్మల్ని లైక్ (Like) చెయ్యండి అని మఱో అభ్యర్ధన.

అని ఇలా విసుక్కునే వాళ్ళమైనా మేమే, ఏమండీ మన తెలుగు జ్యోతి ఎలా ఉంది, బావుందా లేదా, బావులేకపోతే ఏం బావులేదూ, అని అడక్కుండా ఉండలేకపోతున్నాం.

సరే: వీటన్నిటికి ఒక తరుణోపాయం, No feedback is Good feedback. 2018/ 2019 లో ఇప్పటి దాకా ప్రచురించిన రెండు సంచికలకీ దూషణలేమీ రాలేదు కాబట్టి, భూషణాలొచ్చినట్లే అని సమాధానం చెప్పుకుని, ఈ మూడో సంచిక కూడా ఆ రెండు సంచికలలాగే మీ ముందుంచుతున్నాం.

ఇది ఉగాది సంచిక. ఉగాది పచ్చడి సంచిక. అన్ని రుచులతో వచ్చిన సంచిక. దీనిలో కొన్ని రుచులు:

* సుప్రభ గారి సరస్వతీ వందనం, చక్కని చుక్క: తీయని తెలుగు ఛందస్సులో, ఇదేమిటబ్బా ఈ మాటకర్ధమేమిటబ్బా అని బుఱ్ఱ గోక్కోవాల్సిన వగరు ప్రయోగాలతో కూర్చిన తెలుగు చామంతుల మాల
* నోరి రాధిక గారి పరుగు: ప్రతి తల్లి తండ్రీ ఆలోచించాల్సిన విషయం. చదువుతూంటే ఒక పాత పాట జ్ఞాపకం వచ్చింది; ...."....చదవటానికెందుకురా తొందరా, ముందు బతుకంతా చిందర వందరా...."
* అసలు సిసలు తెలుగు కన్నడి కలం నుండి జాలువారిన తేట తెలుగు ప్రేమ
* అరకు లోయ అందాలు ముచ్చటగా చెప్పింది చిన్నారి బొడ్డు శ్రీజ
* జయంతి ప్రకాశ శర్మ గారి ఆపద్బాంధవుడు: చదువుతూంటే వచ్చిన మఱొక పాత జ్ఞాపకం, ఒక పాత జోకు: శర్మ గారి "చెప్పు ముక్కలు" తప్పక చెవిన వేసుకోవలసినదే!
* సరోజ గారి కడుపు చేటు: అత్తా కోడలీయం, అన్ని దేశ కాల పరిస్థితులలో అనువర్తనీయం
* నాగమణి గారి కలం నుండి, స్నేహానికే ద్రోహం చేసిన వినత కథ

## సంపాదక వర్గం

ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (Editor), సంగుభొట్ల లత (Associate Editor)

## BOT Representatives

దరిసిపూడి ఉష (Associate Editor), గండి జ్యోతి

# విషయ సూచిక


| | |
|---|---|
| అధ్యక్షుని కలం నుండి | 1 |
| సంపాదకీయం | 3 |
| తెలుగు కళా సమితి సంక్రాంతి వేడుకలు – నివేదిక | 7 |
| ఆపద్బాంధవుడు : జయంతి ప్రకాశ శర్మ | 9 |
| చక్కని చుక్కవు ... : సుప్రభ | 13 |
| జాతస్యహి ధృవో : మొలుగు కమలకాంత్ | 15 |
| స్నే(ద్రో)హం : నండూరి సుందరీ నాగమణి | 17 |
| చిరునవ్వుతో, లోలోపల ఉన్నాడు శివుడు : రాధేయ | 21 |
| పరుగు : నోరి రాధిక | 23 |
| అభినివేశం : Tata Prabhakara Murthy | 29 |
| అరకు వ్యాలీ : బొడ్డు శ్రీజ | 31 |
| కడుపు చేటు – కథ : కొమరవోలు సరోజ | 33 |
| స(శ)హ జీవనం : భాగవతుల కృష్ణారావు | 37 |
| కన్నకలము : కన్న | 39 |


## From TFAS Events ( Jan 2018 - March 2019)


| | |
|---|---|
| Sankranthi Competitions Results | 19 |
| Sankranthi Celebrations - Pictures | 20,22 |
| Trimurthy Day Celebrations - Pictures | 26,28 |
| TFAS Event Accounts (2018 - 2019) | 32 |
| Sankranthi Celebrations - Muggulu | 40 |


**Opinions expressed in this volume are those of the authors and not of TFAS.**

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org

**New Jersey**

*Ugadi Sambaralu*

# ఉగాది సంబరాలు

**Grand Sponsor**

UNDAVALLI CONSTRUCTIONS

**Date :**
On SATURDAY,
April 20th, 2019.
From 2 pm to 11pm.

**Venue :**
At Hammarskjold Middle school,
200 Rues Ln, East Brunswick,
NJ 08816



Chief Guest : SUMAN



ROHIT Singer
Indian Idol Runner up



Kalarathna MALLAM RAMESH
Mimicry, Ventriloquism Artist

శ్రీ వికారి నామ సంవత్సర ఉగాది వేడుకలకు మీ అందరికీ
మా సాదర ఆహ్వానము



ML SHRUTI
Super Singer



ML GAYATRI
Super Singer



ANKITHA
Actress




**TICKET PRICING**

Regular: $12 (member),
15 (non-member), $10 (child)
Family of 4 : $40 (members)
$50 (non-members)
Silver $25 Gold $50 VIP $100

Buy tickets online @ www.tfas.net

digitalaya • +91 9246578478

**For additional details contact:**

Sudhaker Uppala 732 491 6503 • Ranga Madisetty 973 207 0132 • Madhu Rachakulla 913 220 9172 • Renu Tadepalli 848 248 7285
Damu Gedala 856 577 7112 • Prameela Gopu 732 670 6575 • Venu Yeluri 908 397 7914 • Jyothi Gandi 732 208 9599 • Usha Darisipudi 732 718 4184

For Vendor Registrations and Sponsorship Enquiries please contact above

**Supporters/Sponsors**

NATS · NATA · TANA · Swagruha Foods · New York Life · Compugra Systems, Inc.

**Media Partners**

mana tv · TV5 · TV9 · GK TV · TV Asia · Dhoom Media · NTV · Telugu NRI Radio · YOYO TV · US 1 TV · Sunrise TV

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2018 - 2020



Sudhaker Uppala
President



Ranga Madisetty
Vice President



Madhu Rachakulla
Secretary



Renu Tadepalli
Treasurer



Venu Yeluri
Cultural & IT Chair



Prameela Gopu
Cultural & IT Chair



Jyothi Gandi
Youth Chair



Damu Gedala
Membership Chair



Usha Darisipudi
Community Chair

## Advisory Board



Anand Paluri
Chair



Ram Kolluri
Member



Sudhakar Rayapudi
Member



Dr. Janani Krishna
Member



Hari Eppanapally
Member

## Telugu Jyothi

Vignana Kumar Utukuri
Editor



# తెలుగు కళా సమితి, న్యూజెర్సీ వారి సంబరాల సంక్రాంతి విశేషాలు

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం బ్రిడ్జివాటర్ నగరం శ్రీవెంకటేశ్వర టెంపుల్ ఆడిటోరియంలో తెలుగు కళా సమితి వారి 2019 సంక్రాంతి సంబరాలను జనవరి 27 వ తేదీన విజయవంతంగా నిర్వహించారు. తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ సుధాకర్ ఉప్పల, కార్యదర్శి శ్రీ మధు రాచకుళ్ళ ఆధ్వర్యంలో, యువజన కార్యదర్శి శ్రీమతి జ్యోతి గండి ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యుల జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంబరాలకు విచ్చేసిన సుమారు 300 కుటుంబాలను తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ రంగా మాడిశెట్టి సాదరంగా అహ్వానించారు.

ఈ సందర్భంగా తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ సుధాకర్ ఉప్పల మాట్లాడుతూ తెలుగు కళా సమితి సంక్రాంతి సంబరాలు అంటే యువజనోత్సవాలు అని, ఇక్కడ పుట్టిపెరిగిన పిల్లలకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రాంతీయ యువకళాకారులతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియచేసారు. శ్రీ సుధాకర్ గారు తెలుగు పోటీలలో విజేతలకు బహుమతులు స్పాన్సర్ చేసిన శ్రీమతి రాధ కాశీనాధుని గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

ఆద్యంతమూ పండుగ వాతావరణం, అడుగడుగునా తెలుగుతనం ఉట్టిపడేలా జరిగిన ఈ సంక్రాంతి సంబరాల్లో అందరిని ఒక్కసారి ఊళ్ళల్లో జరుపుకునే పండుగ జ్ఞాపకాలను గుర్తుకొచ్చేలా చేసింది. తెలుగింటి ఆడపడుచుల సంప్రదాయ వస్త్రధారణ, రంగు రంగుల ముగ్గులు, సంక్రాంతి ప్రాముఖ్యత తెలుపుతూ పెద్దలు పిల్లలు ప్రదర్శించిన ఆట పాటలతో శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ఆడిటోరియం అచ్చ తెలుగు పల్లె సంస్కృతికి కొలువయింది. తెలుగు కళా సమితి సంక్రాంతి సంబరాల సందర్భంగా యువజన కార్యదర్శి శ్రీమతి జ్యోతి గండి, శ్రీమతి సుప్రీత గోటేటి ఆధ్వర్యంలో అందంగా, కళాత్మకంగా వివిధ రూపాలల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ప్రదర్శించిన బొమ్మల కొలువు విశేషంగా ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా బాలబాలికలకు ముగ్గుల పోటీలను సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి ప్రమీల గోపు నిర్వహించారు. తెలుగు పద్య, వచన పఠనం, తెలుగు మాట్లాట పోటీలను కమ్యూనిటీ కార్యదర్శి శ్రీమతి ఉషా దరిసిపూడి నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల రూపకల్పనలో సహాయ సహకారలను అందించటమేకాకుండా, చిత్రలేఖనం (posters) పోటీలను సాంస్కృతిక కార్యదర్శి శ్రీ వేణు యేలూరి నిర్వహించారు. మహిళలకు వంటల పోటీలను కోశాధికారి శ్రీమతి రేణు తాడేపల్లి నిర్వహించారు. మెంబర్ షిప్ కార్యదర్శి శ్రీదాము గేదెల ఆధ్వర్యంలో అచ్చతెలుగు వంటకాలతో, షడ్రసోపేతమయిన విందుభోజనం వడ్డించారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రీతి ద్వారశిల, పవన్ గండి, అనూజ గేదల, ప్రణవ్ మనికొండ, స్రవంతి మనికొండ, ధృతి కామరసు, బృంద యెర్రబెల్లి, త్రిష గ్రంధిలు వాఖ్యాతలుగా వ్యవహరించారు. తెలుగు కళా సమితి వారి సంక్రాంతి సంబరాలలో ఆనవాయితీగా జరుగుతున్న చిన్నారులకు భోగి పళ్ల కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీమతి జ్యోతి గండి నిర్వహించారు. తెలుగు సాంప్రదాయాన్నిపాటిస్తూ, తెలుగు భాషాసంస్కృతులకు సంబంధించిన కార్యక్రమాలతో ఆహ్వానితులు ఉల్లాసంగా గడిపారు. శ్రీ సత్య నేమాన గారు ఈ కార్యక్రమాల వీడియో చిత్రీకరణలో సహకారం అందించారు.

తెలుగు కళా సమితి పూర్వ అధ్యక్షులు శ్రీ గండి శ్రీనివాస్, పూర్వ కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఉమా మాకం, శ్రీ సురేష్ మాకం, శ్రీ మధు అన్నా, శ్రీ సత్య నేమాన, శ్రీ విజ్ఞాన్ కుమార్ వివిధ విభాగాలలో సహాయ సహకారాలను అందించారు. ఈ కార్యక్రమాలకు అతిధులుగా విచ్చేసిన తెలుగు కళా సమితి ప్రముఖులు శ్రీ సుధాకర్ రాయపూడి, శ్రీ చలికొండ రామ క్రిష్ణ, శ్రీ సత్యం శ్రీకొండ, శ్రీమతి భారతి భావరాజు, ప్రముఖ వేద పండితులు శ్రీ రఘు శంకరమంచి గారులు మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం మరింత ఆనందంగా ఉందని, మనదైన సంస్కృతిని, సంప్రదాయాన్ని పిల్లలకుఅందించడానికి ఇటువంటి వేడుకలు అవసరం అని చెప్పారు. వీరందరూ తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి పోటీలలో విజేతలుగా నిలిచిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు.

ఈ సాంస్కృతిక కార్య క్రమాలకు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసిన శ్రీసాలు జేమ్స్ గారిని, ఈ సంక్రాంతి వేడుకలను చక్కగా చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ ఆనంద్ గారిని, రుచికరమైన భోజనం అందించిన అతిథి రెస్టారెంటు వారికి, ఈ కార్యక్రమాలను ప్రసారం చేసిన TV5 యాజమాన్యం శ్రీ శ్రీధర్ చిల్లర గారికి, మీడియా మిత్రులకు తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియ చేసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేటందుకు వివిధ విభాగాలలో కష్ట పడిన వాలంటీర్స్ శ్రీమతి జ్యోతి కామరసు,శ్రీమతి జలజ గొల్ల , శ్రీ హర్ష గొల్ల, శ్రీ రవి నారవ, శ్రీమతి బసవ లక్ష్మి కాటేపల్లి, శ్రీ సుభాన్ దరిసిపూడి, శ్రీ ప్రవీణ్ గూడూరు, శ్రీమతి స్వర్ణ గేదల, శ్రీమతి నాగమణి గేదల, శ్రీ సుమన్ గేదల, శ్రీమతి అలేఖ్య గేదల, శ్రీ పవన్ గేదల, శ్రీమతి లతా మడిశెట్టి, శ్రీమతి జయా రాయపూడి, శ్రీమతి అను కొల్లి, శ్రీ కృష్ణ తమ్మన, శ్రీమతి మణి గ్రంధి, శ్రీమతి కృష్ణవేణి శ్రీరాం, శ్రీమతి శుభా వేములపల్లి, యువ వాలంటీర్స్ శ్రీయ చింతవార్, తన్వి నారవ, సాన్వి నారవ, కౌశిక్, త్రిష గ్రంధి, మాణిక్ మాసనం తదితర వారందరికీ కార్యదర్శి శ్రీ మధు రాచకుళ్ళ పేరుపేరునా ధన్యవాదాలు చెపుతూ జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

## With Best Compliments from




# Jaya & Sudhakar Rayapudi

# ఆపద్బాంధవుడు

## రచన: జయంతి ప్రకాశ శర్మ

"ఇదిగో మిమ్మల్నే.. కొంచెం వాడ్ని లేపండి. టైమప్పుడే ఆరున్నర అయి పోయింది. ఇవాళ నుంచి స్కూలు కూడానూ! పరుగెత్తి పారి పోవడానికి అదేం అరటి చెట్ల బడా? బ్రాంచి కాలేజి!! అక్కడికి నడిచి వెళ్ళడానికి అరగంట పడుతుంది. అక్కడ లేటుగా వస్తే లోపలికి పంపించరుట! వీడా.... పుస్తకాలని మోసుకుని వెళ్ళే సరికే అరగంట పడుతుంది! అక్కడ క్లాసులో అటెండెన్స్ పేరు పెట్టి పిలవరుట. మొదటి రోజే రోల్ నెంబరు చెప్తారుట. గంట గంటకి క్లాసుకు వచ్చే మాష్టారు ఆ నెంబరు తోనే పిలుస్తారుట! పలక పోతే, రాలేదని జమా కట్టేస్తారుట! అదేం చదువులో .. మాయదారి చదువులు..! తీరు దిబ్బ లేదు. జైల్లో ఖైదీ లకి నెంబర్లను ఇచ్చినట్టు వీళ్ళకేమిటో.." కామాక్షమ్మ గారి మాటలకి మధ్య లోనే అడ్డొచ్చారు వాళ్ళాయన అవధానిగారు. లేకపోతే ఆ మాటల ధాటి ఎక్కడికి వెళ్ళి పోతుందో అని ఆయన భయం ఆయనది.

"నువ్వు ముందా పూజా కార్యక్రమం చూడు! దేవుడి ముందు కూర్చుని స్తోత్రాలు వల్లె వెయ్యాలి గాని, సోది కాదు!" అన్న అవధాని గారి మాటల్ని కామాక్షమ్మ పట్టించుకోలేదు.

"మీకేం మగ మహరాజులు! వాడు రేప్పొద్దున్న సరిగా చదవకపోతేఅందరూ నన్నాడి పోసుకుంటారు! తల్లి పెంపకం బాగా లేదనేస్తారు! వాడి నెత్తి మీదకు పదేళ్ళు వచ్చాయిగా.. ఆమాత్రం జ్ఞానం లేకపోతే ఎలా? పీర్ల పండగ వస్తే చాలు.. ఓ... అంటూ అరు గంటలకే లేచి, తలకి గుడ్డ కట్టుకుని ఆ తురకల కోనేరు గట్టుకు పోయి, వాళ్ళతో పాటు నమాజులు చేస్తే నేనేమన్నానా!! శ్రావణ మాసం వస్తే ఓరుగంటి వారి తోటలో పార్వతిదేవి కోవెల్లో హరికథ జరిగితే, అక్కడ రాత్రుల్లు పదిగంటల వరకు ఉండి పోతాడు! పోనీ.. ఏమైనా అర్ధమై చస్తూందా.. అంటే అదీ లేదు! పిల్ల వెధవలందరు కల్సి ఎండా వాన తెలియకుండా, అయ్యకోనేరులో ఆట్లాడుకుంటే, అప్పుడు నేనేమైనా అన్నానా? 'అయ్యో ..ఇవాళే స్కూలు తెరుస్తూన్నారు, మనం పెద్ద క్లాసుకి వచ్చాం, అంతా కొత్తగా ఉంటుంది, కాస్తా ముందుగా వెళ్ళి అన్నీ చూస్కుందాం.. అన్న ఇంకిత జ్ఞానం వీడికి ఉండొద్దూ? వీడి తోటి వాళ్ళను చూసైనా నేర్చుకోవాలిగా? అబ్బే.. అంత బుద్ధుంటే నానోరు ఎందుకు బయటకోస్తూంది ! శలవులొస్తే చాలు.. తాతాగారి ఊరు వెళ్ళిపోతాడు! అక్కడున్నన్నాళ్ళు, ఆయన మనవడ్ని గారాబం చేస్తారు. అది అలవాటై ఇదిగో ఇక్కడ ఇలాగే తయారవుతాడు!" ఈలోగా శంకరం లేవడం, పనులన్నీ చక్కపెట్టుకోడాం... జరిగిపోయాయి.

"అమ్మా నేను బడికి వెళ్తున్నాను!" అన్న శంకరం కేకతో కామాక్షమ్మ గారి మాటల ప్రవాహం దారి మళ్ళింది. "ఓరే నాన్నా! జాగ్రత్తగా వెళ్ళు. రోడ్డు మీద సైకిళ్ళు, రిక్షాలను చూసుకుని నడు! ఒక్కడివే వేళ్ళకు! రమేష్, నాగులు, శేషు వస్తారుగా.. అందరు కలసి వెళ్ళండి! ఆ గుమ్మి నుండి తిన్నగా వెళ్తే, రాజుగారి కోట వస్తూందిలే! అక్కడ నుంచి కుడివైపు తిరిగి నాలుగడుగులు వేస్తే బ్రాంచి కాలేజివే. అక్కడ మాష్టర్లకి మీ నాన్నపేరు చెప్పు, తెలుస్తుంది. పుస్తకాలు, పెన్సిలు జాగ్రత్త! " ఆవిడ కొడుక్కి జాగ్రత్తలు చెప్తునే ఉంది.

అప్పటికే శంకరం వీధి చివరికి వచ్చిసాడు. అక్కడ రమేష్, నాగులు ఉన్నారు. దెయ్యాల మేడ దాటగానే శేషు కలిశాడు. మొత్తం మీద, వాళ్ళది పెద్ద ఊరేగింపు అయింది. చెట్టా పట్టా లేసుకుని నడుస్తూనే చిన్న వేంకటేశ్వరుడు గుడికి ఓ నమస్కారం పడేసి ముందుకు నడిచారు.

శంకరంకి అంతా కొత్తగా ఉంది. నిన్న అమ్మ ఉతికి ఆరేసిన బట్టల్ని, పక్కబట్టల కింద జాగ్రత్తగా పెట్టి, ఈరోజు వేసుకున్నాడు. కొంతమంది పిల్లలు కొత్త బట్టలు వేసుకున్నారు. నిక్కర్లకి చొక్కాలకి పసుపు చుక్కల్ని చూసి గుర్తు పట్టేడు. పుస్తకాలను కొంత మంది, రంగు రంగుల బ్యాగుల్లో వేసుకుని బుజాన్ని తగిలించుకొని వస్తే, మరికొంతమంది పాత బట్టలతో కుట్టిన సంచిలో పుస్తకాలని వేసుకొచ్చారు. శంకరంతో పాటు మరో నలుగురైదుగురు పుస్తకాల సంచిని చేతితో పట్టుకునే బుజంమీద వేసుకుని, వచ్చారు. రెండు రోజుల క్రితం, గట్టు మీద ఉన్న కామేశ్వరమ్మ గారి మనవరాలు ఆరుపాసై ఏడుకొస్తే, ఆ అమ్మాయి పుస్తకాలు తెచ్చుకుని, చిరిగిన పేజిలని తుమ్మ జిగురుతో అంటించి, పాత వారపత్రికల అట్టలతో ఆ పుస్తకాలకి అట్టలేసి వాటిని ముస్తాబు చేసాడు. వెతుక్కుంటూ క్లాసురూముకి వెళ్ళాడు. అక్కడ కింద కూర్చోవలసిన అవసరం లేదు. అందరికి సరిపడ బెంచిలున్నాయి. ఒకొక్కరు రూములోకి వచ్చి కూర్చుంటున్నారు. అంతలో బెల్లు మోగింది. అందరు పరుగెత్తుకుంటూ గ్రౌండులోకి వెళ్ళారు. వరసగా నిలబెట్టి వందేమాతరం పాడించి, ఆ తర్వతా "భారతదేశం నా మాతృదేశం. భారతీయులంతా నా సహోదరులు...." అంటూ హెడ్ మాష్టారు అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అదవగానే అందరు తిరిగి క్లాసు రూముల్లోకి వెళ్ళిపోయారు. మాష్టారు వచ్చి అందరి పేర్లు చదివి, వాళ్ళ వాళ్ళ నెంబర్లను చెప్పి, రేపట్నూంచి నెంబరే పిలుస్తారని, అంచేత ఆ నెంబరుని జ్ఞాపకం పెట్టుకోమని చెప్పారు. తర్వాతా పిల్లల తల్లి తండ్రులపేర్లు, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, ఎక్కడుంటున్నారో... వంటి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. మధ్య మధ్యలో "ఓ... నువ్వు ఫలానా వారాబ్బాయివా.. మీ అన్న ఏం చదువుతున్నాడు?, మీ అక్క ఎం చదువు తున్నాది?..." వంటి ప్రశ్నలతో ఆ గంట గడిచి పొయింది. ఇవాళ మొదటి రోజు కదా, మధ్యాహ్నం స్కూలుకి రానక్కర్లేదంటూ పదకొండు గంటలకు వదిలిసారు.

శంకరం అప్పుడు చూసాడు. అయ్యకోనేరు గట్టు వైపు వెళ్ళే పిల్లలలో చాలమంది కాలు మెక్కుతూ నడుస్తూన్నారు. 'కొత్త చెప్పులుకదా.. కరిచాయి...' అంటూ ఒకోక్కరు చెప్పులు, వాటి ఖరీదులు, ఎక్కడ కొన్నారో.. ఆ వివరాలను చెప్పు కుంటూ ఇంటి దారి పట్టారు.

... Continued on next page

With Best Compliments from

## Dr. Mohan Patalolla & Family




---

Allstate.
You're in good hands.

**Venkat Malladi**
Agency Owner
Astute Financial Services, LLC

**Allstate Insurance Company**
123 Morris Street
Morristown, NJ 07960

Office 9736319700
Cell 7322667983
Fax 9735389022
venkatmalladi@allstate.com
www.allstate.com/venkatmalladi



**Your trusted Allstate advisor**

విచిత్రంగా అప్పుడే శంకరానికి నడుస్తూంటే, రాళ్ళు గుచ్చుకుని కాళ్ళు నొప్పి పెడుతున్నట్టు అనిపించింది. మెల్లిగా నడుస్తూ అరటి చెట్ల బడి వరకు వచ్చాడు. ఓసారి ఆ బడి వైపు చూసాడు. లోపలికి ఓసారి వెళ్ళాలనిపించింది. ఒకవేళ ఎవరైనా కనబడి "ఏరా ఐదో క్లాసు పోయిందేమిట్రా, ఇక్కడే తిరుగుతూ ఉన్నావు?" అని అంటారేమోనని భయం వేసి, ఆప్రయత్నం మాను కున్నాడు. . రెండడుగులు ముందుకు వేసాడు. శంకరం దృష్టి... అయ్యకోనేరు గట్టు వైపు ఉన్న చెట్టు కింద చెప్పులు కుట్టే వాడి మీద పడింది. అక్కడికెళ్ళి నిలబడ్డాడు. అక్కడ నాలుగైదు కుట్టిన చెప్పుల జతలున్నాయి. శంకరం కాస్సేపు వాటిని చూస్తూ అక్కడే నిలబడ్డాడు.

"ఏం బాబు ఏంకావాలి?" ఆ చెప్పులు కుట్టే వాడు, పని చేసుకుంటూ అడిగాడు.

"ఆ చెప్పులు నాకు సరిపోతాయా?" పక్కనే కుట్టి ఉంచిన చెప్పుల జత చూపెడుతూ శంకరం ధైర్యం చేసి అడిగాడు. "సరిపోతుంది బాబు. ఒక్కసారి వేసుకుని చూడండి!" శంకరంకి చాలా ఆనందం వేసింది. అప్పటి వరకు తాను ఎప్పుడూ చెప్పులు వేసుకోలేదు. ఒక్కసారి వేసుకుంటే ఎలా ఉంటుందో చూడాలనిపించింది. ఇంట్లో వాళ్ళకి తెలుస్తే దెబ్బలాడతారేమోనని కూడా భయం వేసింది. కాని వేసుకోవాలనే కోరిక బలంగా వచ్చిసింది. రోడ్డుమీద అటూ ఇటూ చూసాడు. తెలిసిన వారు ఎవరు కనబడక పోవటంతో ధైర్యంచేసి చెప్పుల్లోకి కాళ్ళు దూర్చాడు. ఎక్కడో తేలిపోతున్నట్టుంది. రెండడుగులు అటు ఇటు వేసి, చెప్పులు విప్పి అక్కడ పెట్టేశాడు.

చెప్పుల వాడు పని చేసుకుంటూ అడిగాడు "సరిపోయాయా బాబు?"

"ఆఁ బాగా సరిపోయాయి...కాని ఖరీదు ఎంతా?" అడిగాడు శంకరం బెరుగ్గా.

"మూడు రూపాయాలు బాబు!"

"అమ్మో .. మూడు రూపాయాలే?" శంకరానికి ఆ రేటు ఎక్కువా, తక్కువా అన్న విషయం తెలియదు గాని, మూడు రూపాయలనే సరికి భయం వేసింది. ఎలా ఇవ్వాలి అన్న విషయం తలుచుకునేసరికి అమ్మో అనిపించింది. రెండునిముషాలు ఆలోచించాడు. ముందు అక్కడ్నూంచి బయట పడాలి. " మా నాన్నగారిని అడిగి వస్తాలే!" అంటూ బయలుదేరాడు. "మీకైతే రెండు రూపాయాలకి ఇస్తాలేండి. మీ నాన్నగారి చెప్పులు నేనే కుడుతూంటా.."

ఆ మాటలు శంకరానికి నచ్చాయి. కాని ఏలా.. అన్న ఆలోచనలతో ఇంటికి చేరాడు.

"ఇవాళ మొదటి రోజు కదా. మధ్యాహ్నం స్కూలు శెలవు!" అంటూ మొదలు పెట్టి.. పొద్దున్నుంచి స్కూల్లో జరిగిన ఒక్కొక్క విషయం తల్లికి చెప్తూ, చివరికి అసలు విషయనికొచ్చాడు. "మరేం... నడుస్తూంటే రోడ్డుమీద రాళ్ళు గుచ్చుకున్నయామ్మా! అందుకే మెల్లగా నడుచుకుంటూ వచ్చాను!" అమ్మా ఏవంటూదో అని చూసాడు.

కామాక్షమ్మ గారు ఏదో పనిచేసుకుంటూ ఊఁ కొడుతున్నారు

శంకరం అసలు విషయం ఎలా చెప్పాలా అని తటపటాయిస్తూ మెల్లగా అన్నాడు.

" అమ్మా మా బడి దగ్గర చెప్పులు కుట్టేవాడు ఉన్నాడే.. వాడికి నాన్న తెలుసుట! అక్కడ చెప్పులు చూసాను. ఎంతాబాగున్నాయో! బస్సుకు టైర్లు ఉంటాయికదా.. వాటితో కుట్టేడుట. ఐదు సంవత్సరాల వరకు చూసుకోక్కర్లేదన్నాడు! "

"ఏమో బాబు. ఆ విషయాలు నాకేం తెలుస్తాయి. మీ నాన్నగారినే అడుగు!" కామాక్షమ్మ గారు అన్నారేగాని ఇంట్లో ఆర్థిక పరిస్థితి తెలుసు. ఆయన ఇప్పుడు ఏమీ కొనలేరనే మాట బయటకి అనలేక పోయింది.

"కాదమ్మ...వాడు రెండు రూపాయాలకే ఇస్తానని అన్నాడు!."

మాట్లాడం ఇష్టం లేక, భోజనాలు కానించి నడుం వాల్చింది కామాక్షమ్మ. శంకరం మోహం చిన్న బోయి కనిపించింది. కాని ఎలా అన్న ఆలోచనలతో ఆవిడకి కునుకు కూడా పట్టలేదు.

శంకరం కూడా కాలు కాలిన పిల్లిలా ఇల్లాంతా తిరుగుతునే ఉన్నాడు. సాయంత్రం నాలుగు గంటలయింది. ఆ సమయానికి శంకరం ఆడుకోడానికి వెళ్లి పోవాలి. కానీ వాడి దృష్టి చెప్పుల మీదే ఉంది.

"అమ్మా! అవి ఎవరైనా కొనుక్కుని పోతారేమోనే!" అంటూ తల్లి వెంట తిరుగుతూ ఏదో మాట్లాడుతూనే ఉన్నాడు.

కామాక్షమ్మ గారికి ఏం చేయాలో పాలు పోవటం లేదు. పిల్లలకి కావలసినవి కొని పెట్ట లేక పోతున్నామే... అనే ఆలోచన అవిడ మనస్సుని దొలి చెస్తున్నాది. ఇంట్లో ఏదో పని చేస్తూ, అటూఇటూ తిరుగుతున్న ఆవిడకి ఏదో జ్ఞాపకం వచ్చి ఇంట్లో దేవుడి గుమ్మటం దగ్గర కెళ్లి ఓసారి దండం పెట్టి అక్కడే ఉన్న మట్టి హుండీని తీసింది. రెండు చేతులతో లెంప లేసుకుని దాన్ని బద్దలుకొట్టింది. చిల్లర డబ్బులు కొంగులో వేసుకుని కళ్ళకి అద్దుకుంది. ఒక పైసా నుంచి పది పైసల వరకు నాణేలు ఉన్నాయి. అప్పుడు,అప్పుడు పూజచేసి చిల్లర డబ్బులు ఉన్నప్పుడు ఆ హుండిలో దక్షిణ వేయటం కామాక్షమ్మకి అలవాటు. ఎప్పుడో... రోజులు కలిసి వచ్చినప్పుడు, తిరుపతి వెళ్ళి, ఆ దక్షిణని అక్కడ వేద్దామని అనుకుంది. అవి ఇప్పుడు ఇలా అవసరానికి పనికోస్తాయని ఎప్పుడు ఊహించ లేదు. వాటిని లెక్క పెట్టింది. సరిగ్గా రెండు రూపాయల మీద ఓ అణా ఎక్కువుంది. ఆ అణాని దేవుడి ముందు ఉంచి, ఆ చిల్లరని శంకరానికి ఇచ్చింది.

“అమ్మా.. దేవుడి డబ్బులా...? శంకరం భయపడుతూ అడిగాడు.

"అవును నాన్నా!! పర్వాలేదులే.. దేవుడు మనల్ని కష్టాల్లో ఆదుకోడానికే ఉంటాడు గాని, మనల్ని ఇబ్బందులు పెట్టడాని కాదు కదరా! ఇప్పుడు ఇదిగో ఇలా ఆదుకున్నాడు. మళ్ళీ మనం ఆ డబ్బుల్ని వడ్డీతోపాటు తీరుద్దాంలే! వెళ్ళి చెప్పులు కొనుక్కో .."

తల్లి మాటలు వింటూనే, శంకరం ఆనందానికి హద్దుల్లేక పోయాయి.

శంకరం దేవుడికి దండం పెట్టలేదు, అమ్మకి దండం పెట్టి వీధిలోకి పరుగెత్తెడు. ★★★★★★★★


mana SWAGRUHA
220 ST. GEORGES AVE, RAHWAY, NJ - 07065
PH : 732.890.9777
BANQUETS | CATERING | SWEETS | SNACKS | PICKLES MADE IN USA | NO PRESERVATIVES
Home delivery avilable
www.manaswagruha.com
https://www.facebook.com/manaswagruhafoods
https://www.instagram.com/manaswagruha
Swagruha
Foods

# చక్కని చుక్కవు ...

సుప్రభ, న్యూజెర్సీ

సీ. చక్కని చుక్కవు – ఒక్కతెవుందువు
మక్కువఁ జూపుదువెక్కడున్నఁ
దక్కువ సేయవు వెక్కస మీయవు
నిక్కపు నెయ్యమె చక్కనమ్మ
మ్రొక్కకె యిత్తువు గ్రక్కునఁ బల్కుల
నక్కజమొందఁగఁ బెక్కు రిలను
చుక్కల రాయని వక్కణమును మించి
చక్కదనమ్మది యుక్కుమిగుల

తే.గీ. యెక్కి రింతగ నుండఁగా నొక్క హంస
దిక్కు లన్నిటఁ బరవఁగా దీప్తి నీది
మ్రొక్కినంతనె యరుదెంచి బుద్ధిఁ బెంచి
చిక్కులన్నియుఁ దీర్చెడి చెలువ! నతులు.

నీదు సాయమ్ము లేకున్న నిలుచు దెవరు
వాదమందున గెలిచెడి వారలెవరు
వేద సారము నందించు వేత్తలెవరు
మోదమౌ పద్య రచనకున్ బూనుదెవరు

చల్ల నైనట్టి చూపుల తల్లివీవు
ఎల్లవారల దీవించి యెఱుకఁ గూర్చి
వెల్లడించుము నీప్రేమ విబుధ వంద్య
వెల్లువైనట్టి పలుకులు వెలుఁగులీన

కకవికలు గాక శక్తితోఁ గలములురుకఁ
బ్రకటమై భావగరిమమ్ము వ్రాయు నుడుల
నొకటి రెండిటి తోడనే యుస్సురనక
రకరకమ్ముల పద్యాల వ్రాయగలము

రేలు బవళులు మదినుంచి ప్రేమ నీది
మేలు మేలని తలఁపోసి మించు కృపను
మాలలెన్నియొ కూర్చి నీ మ్రోల నుంచి
వ్రాలు భక్తిని నీ కీర్తిఁ బాడఁగలము

శాంతి సౌఖ్యము లొసఁగెడి కాంతవగుట
నంత నీవౌచు నలరెడి యంబవగుట
నంతరంగము లెఱిగెడి యాత్మవగుట
నింతకంటెను జెప్పఁగ నేమి గలదు ||

***చక్కని చుక్కకి అనుబంధం :*** *సరస్వతి నాద బిందు స్వరూపిణి అన్న ఆధ్యాత్మిక భావనని దృష్టి లో పెట్టుకుని, చక్కని చుక్కవు అన్న ద్వంద్వార్ధ మకుటంతో కూర్చిన అచ్చ తెలుగు చామంతుల దండ ఈ కవిత. తెలుగు ఛందస్సుతో, అచ్చ తెలుగు మాటలతో ఎంత అందంగా రచన చేయ వచ్చునో అద్దం పట్టి చూపుతుంది ఈ చక్కని చుక్క.*

*ఐతే ఆ మకుటంలోనే కాదు, సుప్రభ గారు వాడిన మఱి కొన్ని పదాలకి కూడా రెండు రకాల అర్ధం చెప్పుకోవచ్చు, మఱి కొన్ని పదాలకి విలక్షణమైన అర్ధం చెప్పుకోవచ్చు. ఆ అందాలూ అర్ధాలూ మనందఱికీ తెలిసేటట్టుగా సుప్రభ గారు పంపిన తాత్పర్యం కూడా ప్రచురిస్తున్నాము.*

***సంపాదక వర్గం***

చక్కని దానివి ( బిందురూపిణివి). (అంతట వ్యాపించి) ఒక్కదానివై ఉంటావు. ఎక్కడ నున్నా ప్రేమ పంచుతావు. ఏవిధముగాను లోటు చేయవు. విసుగు, వెగటు నీయవు. నీది నిర్మలమైన, సత్యమైన స్నేహమే. ఎంతోమంది ఆశ్చర్యపడే విధముగా, (నేను) మ్రొక్కి కోరకుండానే శీఘ్రముగా పలుకులందిస్తావు. హంస వాహనివై, చంద్రుని చక్కదనమును మించిన అందముతో, నీకాంతులు దిక్కులన్నిట వ్యాపించి యుండగా, వేడుకోగానే వచ్చి, బుద్ధిబలము నిచ్చి చిక్కులను దీర్చే స్నేహితురాలివి. నీకు నమస్సులు.

నీ సాయము లేకుండ ఎవరూ నిలువలేరు. వాదములలో గెలువలేరు. పండితులు వేదముల సారమునందింపలేరు. ఎవరూ సంతోషం గలిగించే పద్యరచనకు పూనుకోలేరు. అమరుల/ పండితుల చేత కూడ స్తుతుల బొందదగిన దేవీ! చల్లని చూపులతో కాచే తల్లివి. అందఱినీ దీవించి, జ్ఞానమొసగి, నీ ప్రేమను ప్రకటించు. అలాచేస్తే ఏ భ్రమలకు లోను కాకుండ, వెలుగులు జిమ్మే పలుకులే వరదలవగా, కవితా శక్తితో కలములు ముందుకు పరుగెత్తగా, భావాలలోని ఔన్నత్యము వ్రాసే కవితలలో ప్రకటమయే విధముగా , ఒకటి రెండు పద్యాలతోనే అలసిపోకుండ, రకరకాల ఛందాలతో పద్యాలనల్లి, రాత్రింబవళ్ళు నీ ప్రేమను, దయను దలచుకొంటూ, మేలు మేలనుకుంటూ, అతిశయించిన భక్తితో నీ కీర్తిని గానము చేయగలము. శాంతి సౌఖ్యములనిస్తూ, అంతటా నీవైన దానివయి, (అందఱి) తలపులు/హృదయాల నెరుగగలిగిన తల్లివి కనుక నీకింతకన్న చెప్పవలసిన దేముంటుంది ?

Continued on page --- 18

**With Best Compliments from**



**Ram & Girija Kolluri**

---

**With Best Compliments from**



**Eppanapally Family**

# "జాతస్యహి ధృవో"

**- మొలుగు కమల కాంత్**

జీవితం పాఠాలు నేర్పుతుంది కొందరికి. ఐతే, ఆ జీవితానికే పాఠాలు నేర్పిన వాళ్ళు కొందరుంటారు. మన చలపతిరావు గారు అలాంటివాడే. చెట్టంత కొడుకు యాక్సిడెంట్లో పోతే నిలువునా కూలిపోయిన మ్రానులా ఉన్న జగపతిరాయుడు గారికి మిత్రుడు అయిన చలపతిరావు గారొచ్చి చేసిన పరామర్శ చూడండి.

"ఏడవండి రాయుడుగారూ! ఇంకా ఏడవండి. మీ ప్రాణం కూడా పోయేదాకా ఏడవండి. ఇద్దర్నీ ఒకేసారి తగలేస్తాం- పీడా పోతుంది". చలపతిరావు గారి పరామర్శకు అక్కడికి ఓదార్చడానికి వచ్చిన మనుషులందరూ మ్రాన్పడిపోయారు. అప్పటిదాకా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న జగపతిరాయుడు గారు కూడా ఓ క్షణం ఏడుపుకి గ్యాప్ ఇచ్చారు.

"లేకపోతే ఏమిటండీ? నిన్ననగా పోయాడు పాపం..అదీ యాక్సిడెంట్లో. అసలు వాడి తప్పేమన్నా ఉందేమో చెప్పండి. బుద్ధిగా రోడ్డుకి ఎడమ ప్రక్కన నడిచి వెళ్తున్నవాణ్ణి దిక్కుమాలిన వెధవ ఎవడో 'హిట్ అండ్ రన్' చేసి పారిపోయాడు, ఎవడు గుద్దాడో కూడా తెలియకుండా! తెల్లవారితే గానీ విషయం ఎవ్వరికీ తెలియలేదు. ఎవరు మాత్రం ఏమి చేస్తాం చెప్పండి? ఎవరినని అంటాం? అసలు పుట్టిన వాళ్లమంతా ఎప్పుడో ఒకప్పుడు పోవాల్సిన వాళ్ళమే గదండీ? కాకపోతే ఒకరు ముందూ-ఒకరు వెనకా! ఎవరైనా మరీ చిన్నవయసులో పోవటం బాధాకరమే - అదీ మరీ పాతికేళ్లన్నానిండకుండా. కాకపోతే వాడికింకా పెళ్లి కాకపోవటం ఎంతదృష్టం చెప్పండి.

"ఒక ప్రక్క బంగారంలాంటి కొడుకు పోయి ఆయనేడుస్తుంటే, అదృష్టవంతుడంటాడు, ఈనెవడండీ బాబూ" అంటూ గొణుక్కుంటున్న వాళ్ళ నోళ్లు మూస్తూ - " మీరు దయచేసి నోరు ముయ్యండయ్యా - మా అబ్బాయి పెళ్ళైన మూడేళ్ళకి పోతే; భర్తని పోగొట్టుకొని, ఇద్దరు చంటి పిల్లలతో మా కోడలు పడుతున్న బాధ రోజూ కళ్లారా చూస్తున్న నాకు తెలుస్తుందిగానీ మీకేం తెలుసయ్యా? అందుకని చెబుతున్నా, ఏ బాదరబందీ లేనివాడు కావడం బెటరని. అర్థమైందా?"

"ఇక కడుపుకోత అంటారా, అది తప్పదు రాయుడుగారూ. స్వయంగా అనుభవిస్తున్నవాణ్ణి గాబట్టి చెబుతున్నా. అది మాత్రం తప్పదు. పెద్ద వాళ్ళం మనమే గుండె దిటవు చేసుకోవాలి. కాలమే గాయాల్ని మాన్పుతుంది. ఆమాటకొస్తే, ఈ సంఘాన్ని ఉద్ధరించిన పెద్దల్లో జీసస్ క్రైస్ట్, స్వామి వివేకానంద, శ్రీనివాస రామానుజం లాంటి మహామహులెందరో ముప్పయిల్లోనే కాలం చేశారన్న సంగతి మీకు తెలియంది కాదు. వాళ్ళని లోకం ఈ నాటికీ మరిచిందా?"

"అయినా, కాకిలా కలకాలం బ్రతకటం కంటే హంసలా కొన్నాళ్ళు బ్రతకటం మిన్న కాదూ? అహా..అవునంటారా, కాదంటారా చెప్పండి. మీకేం రాయుడుగారూ- నిక్షేపం లాంటి ఇంకో కొడుకున్నాడు. వీళ్లోనే వాణ్ని చూసుకోండి. అసలు మీరు నన్ను చూసి ధైర్యం తెచ్చుకోండి. మీరే ఇలా బెంబేలు పడిపోతే, ఉన్న ఒక్కగానొక్క కొడుకునీ పోగొట్టుకున్న నేనేమి చెయ్యాలి..మీరే చెప్పండి. పదేళ్లక్రితం పార్వతీదేవి లాంటి భార్య పోయినా పిల్లలిద్దర్నీ మీరే తల్లీతండ్రీయై చక్కగా తల్లిలేని లోటు తెలీకుండా పెంచారుగదా! ఆవిడ పోయిన రోజు నన్ను పట్టుకుని మీరేమని ఏడ్చారో ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. ఆమెతోపాటు నేనూ చచ్చిపోతే బాగుండేదని ఏడ్చారు. పోతే ఏమయ్యేది చెప్పండి? పిల్లలిలా పెరిగేవాళ్ళా? పైగా, అదేదో చావు పుట్టుకలు మన చేతిలో ఉన్నట్లు మాట్లాడతారేమిటండీ బాబూ?"

చలపతిరావుగారి సుదీర్ఘోపన్యాసంతో అక్కడి వాతావరణం దుఃఖం నించి బయటపడి ఆలోచనల్లోకి, వైరాగ్యంలోకీ పరిణామం చెందుతోంది. అక్కడున్నవాళ్లంతా తమ సంగతి ఏమిటని..ఏమవుతుందనీ ఆలోచిస్తున్నారు. వాళ్ళల్లో కొంతమంది పూనుకుని జరగాల్సిన కార్యక్రమం ఏమిటన్నది ఆలోచిస్తున్నారు. నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ చలపతిరావుగారు మళ్ళీ అందుకున్నారు.

"స్మశాన వైరాగ్యం - ప్రసూతి వైరాగ్యం అనీ - ఈ రెండూ తప్పవండీ మానవ జన్మంటూ ఎత్తిన తరవాత ఎవరికైనా. అసలు చావంటే ఏమిటి చెప్పండి - మనం తప్ప మిగతా ప్రపంచమంతా యథాతథంగా ఉండటమేగదా! దాన్నించి తప్పించుకున్నవాడు ఒక్కడన్నా ఉన్నాడా చెప్పండి. "జాతస్యహి ధృవో" అన్నాడు కదా గీతలో కృష్ణుడు. అసలు ఇంకొక రకంగా చెప్పాలంటే, ఆ భగవంతుణ్ణి తొందరగా చేరుకోవటం. ఇక్కడున్నన్నాళ్ళూ ఆ భగవన్నామస్మరణ చేస్తూ, తీరా మనలో ఎవడన్నా ఆయన దగ్గరికి వెళ్ళిపోతే ఎందుకండీ ఏడవడం, నాకు తెలీకడుగుతాను. ఆ?"


" డెబ్బైలూ..ఎనభైలూ దాటుతున్నా మనకి రాని ఆ మహాప్రస్థానం పాతికేళ్ళు దాటకుండానే మీ అబ్బాయికి వచ్చిందంటే పైన ఆ భగవంతుడికి మీ వాడితో ఇంకెంత ముఖ్యమైన పనుండివుంటుందో కాస్త జాగ్రత్తగా మనసుపెట్టి ఆలోచించండి రాయుడుగారూ!"

ఆ మాటలతో రాయుడుగారు ఏడుపు ఆపేసారు. గుండె దిటవు చేసుకొని, "జరగాల్సిన కార్యక్రమం చూడండి" కాస్త దృఢంగానే అన్నారు. దాంతో అక్కడి వాతావరణం తేలిక పడింది.

గుండెల్లోంచి పెల్లుబుకుతున్న దుఃఖాన్ని అప్పటిదాకా బలవంతంగా ఆపుకుని జగపతిరాయుడుగారిని ఎంతో ధైర్యంగా ఓదార్చిన చలపతిరావుగారు ప్రక్కగదిలోకి వెళ్లి భోరుభోరున చిన్నపిల్లాళ్ళా వెక్కి వెక్కి ఏడ్చారు.

★★★★★★★★★★★

**With Best Wishes from,**



# Dr. Janani Krishna
# &
# Dr. Krishna Kocherlakota

---

**With Best Wishes from**



## Rohini Kumar Vemula & Family

# స్నే(ద్రో)హం

## నండూరి సుందరీ నాగమణి

"హాయ్ వినతా, గుడ్ మార్నింగ్... లేచావా?" మొబైల్ ఫోన్ లో పాప్ అయిన ఫేస్ బుక్ మెసెంజర్ లోని మెసేజ్ ను చూడగానే లేచి కూర్చుంది వినత.

"హాయ్ క్రిస్, ఎప్పుడో లేచాను..." స్మైలీ ఎమోజీ పెట్టింది.

"నేనిప్పుడే వర్క్ ప్లేస్ నుంచి ఇంటికి బయలుదేరాను. ఇంటికి వెళ్ళగానే మళ్ళీ పింగ్ చేస్తాను... ఓకే?" ఆఫ్ లైన్ లోకి వెళ్ళిపోయాడు క్రిస్.

వినత బద్ధకంగా లేచి కూర్చుంది. సమయం ఉదయం ఎనిమిదిన్నర అవుతూ ఉంటే లేచి వాష్ రూమ్ లోకి వెళ్ళి ఫ్రెష్ అవసాగింది. పది నిమిషాలలో స్నానం చేసి వచ్చి, మ్యాగీ నూడుల్స్ తయారు చేసుకుని తినేసింది. తరువాత తయారై ఆఫీస్ కి వెళ్ళిపోయింది.

లిఫ్ట్ లో కలిసిన మగ కొలీగ్స్ కి చేయి కలుపుతూ హాయ్ చెప్పింది హుషారుగా. అదే లిఫ్ట్ లో ఉన్న లేడీ కొలీగ్స్ ని చూసీ చూడనట్టు ఊరుకుంది.

అటెండెన్స్ రిజిష్టరులో సంతకం పెడుతూ మేనేజర్ ని చూసి నవ్వింది. మర్యాద కాదని తానూ నవ్వాడాయన.

"ఏమ్మా వినతా, నిన్న నీకు చెప్పిన రిపోర్ట్ పూర్తి చేసావా? బాస్ సంతకాలు అయిపోయి, ఈరోజు హెడాఫీసుకి మెయిల్లో వెళ్ళిపోవాలి..." చెప్పాడాయన.

"అలాగే సర్... పంపించేస్తాను... మీ షర్ట్ చాలా బాగుంది, కొత్తదా?" అంది పరిశీలనగా చూస్తూ.

ఆయనకి ఏమనాలో తెలియక, "ఆ...ఆ... థాంక్స్ అమ్మా..." అని ఊరుకున్నాడు, మనసులోనే పళ్ళు నూరుకుంటూ.

మధ్యాహ్నం పన్నెండు అవుతున్నా, ఆమెకు రిపోర్ట్ తయారుచేయడం కుదరడం లేదు. మెల్లగా లేచి, ఈ మధ్యనే కొత్తగా చేరిన విశాల దగ్గరకు వెళ్ళింది.

"హాయ్ విశూ, నాకో హెల్ప్ చేస్తావా? ఇదిగో ఈ రిపోర్ట్ తయారు చేసివ్వవా, నేను మెయిల్ లో పంపించేస్తాను..."

ఇబ్బందిగా కదిలింది విశాల. "నాకు చాలా వర్క్ ఉంది మేడమ్..." అని నసిగింది.

"ఏదీ, ఆ లెటర్స్ ప్రిపేర్ చేయడమేగా, సాయంత్రం నీకు నేను హెల్ప్ చేస్తాలే... ప్లీజ్ రా..." అంటూ విశాల భుజమ్మీద చేయి వేసి నిమిరింది. చేసేదేమీ లేక తలూపి, ఆ పేపర్స్ వినత చేతుల్లోనుంచి తీసుకుంది విశాల.

ఒంటి గంటకల్లా, ఆ రిపోర్ట్ మెయిల్ చేసేసి, బాస్ దగ్గర మంచి మార్కులు కొట్టేసింది వినత.

సాయంత్రం ఐదున్నరకు విశాల దగ్గరకు వచ్చి, తనకర్జెంట్ ఫోన్ కాల్ వచ్చిందనీ, వెళ్ళాలనీ చెప్పి వడివడిగా నడుచుకుంటూ వెళ్ళిపోతుంటే తెల్లబోయి చూడటం విశాల వంతైంది.

"మేము చెబితే విన్నావా, ఆవిడంతే, తన స్వార్థం కోసం మనల్ని ఉపయోగించుకుంటుంది. ఇంకో సారి అడిగితే నో చెప్పేయ్..." మిగిలిన అమ్మాయిలు విశాలను హెచ్చరించారు.

"హాయ్ క్రిస్... ఉదయం – అదేలే మీ సాయంత్రం మెసేజ్ ఫోన్ చేస్తానని చేయలేదేం?" యాంగర్ ఎమోజీ పెట్టి మరీ మెసేజ్ లో అడిగింది వినత.

"కొద్దిగా బిజీ అయ్యాను... ఆ తర్వాత అలిసిపోయి పడుకుండిపోయాను. సారీ వినతా..." సిన్సియర్ గా చెప్పాడు క్రిస్.

ఆ తర్వాత ఎన్నెన్నో కవ్వించే కబుర్లు చెప్పింది. అందులో ఆడపిల్లలనుంచి అబ్బాయిలు ఊహించనివీ, కానీ అలా మాట్లాడాలని అంతరాంతరాలలో కోరుకునేవే ఎక్కువ. క్రిస్ కి ఇప్పుడు అలవాటైపోయింది కానీ, ఆమె టెక్స్ట్ చేస్తున్న తొలిరోజుల్లో ఒక మహిళ నుంచి – అందులోనూ భారతీయమహిళ నుంచి అటువంటి మెసేజ్ లు అందుకుంటూ, తానూ అదే విధంగా సంభాషిస్తూ ఒక రకమైన విస్మయానికి లోనయ్యాడు. మహిళలు అందులోనూ, భారతీయ స్త్రీలు చాలా పొందికగా ఉంటారని, స్నేహం చేసినా ఒక పరిమితికి లోబడి మాత్రమే మాట్లాడతారని అతను వేసుకున్న అంచనాలు తారుమారయ్యాయి. భారతీయత పట్ల అతనికి గౌరవం కూడా ఒకింత తగ్గిపోయింది. అంచేత ఆమెతో సంభాషణను అతడు ఎప్పుడూ ఎంజాయ్ చేస్తూనే ఉన్నాడు.

అలా అని వినతకు విషయ పరిజ్ఞానం లేదని కాదు. ఆమెకు ఎన్నెన్నో విషయాలు తెలుసు. నిరంతరం తన జ్ఞానాన్ని పెంచుకుంటూనే ఉంటుంది. అందుకనే అతడితో ఎన్నో విషయాలు కూడా చర్చిస్తూ ఉంటుంది. ఒక యాక్సిడెంట్ లో భార్యను పోగొట్టుకున్న ముప్పై ఐదేళ్ళ అమెరికన్ క్రిస్. ఎంతగానో ప్రేమించిన భార్య విధి వశాత్తూ దూరమైన విషాద సమయంలో వినత ఫేస్ బుక్ మీడియా ద్వారా అతనికి స్నేహితురాలు అయింది. హాస్యమూ, శృంగారమూ మనసును సాంత్వన పరచి, శాంతపరుస్తాయి. అందుకే వినత కంపెనీని ఎంజాయ్ చేస్తున్నాడతను.

వినత గ్రాడ్యుయేషన్ చేస్తూండగానే తల్లిదండ్రులను పోగొట్టుకుంది. తానెంతగానో ప్రేమించిన వ్యక్తి ఆమె ప్రేమను నిరాకరించి, కళ్ళముందే తన క్లాస్ మేట్ ని పెళ్ళి చేసుకున్నాడు. అంతే... ఆమెలోని ప్రేమ కాస్తా ద్వేషంగా రూపు దిద్దుకుంది. ఆమె ప్రేమను స్వార్థం కమ్ముకుంది. మరెవరినీ పెళ్ళి చేసుకోవాలని అనిపించలేదు. కనిపించిన ప్రతీవారినీ వాడుకోవటం మొదలు పెట్టింది. ఉద్యోగం సంపాదించుకుంది, కానీ ఎప్పుడో కానీ నిజాయితీగా పని చేయదు. బాసుల్ని మచ్చిక చేసుకుంటుంది. విలాసాలకు, ఖరీదైన మద్యపానానికి అలవాటు పడింది. క్రెడిట్ కార్డ్ మీద బోలెడు సామాన్లు కొంటూ ఉంటుంది. కార్ లోన్ తీసుకుంది. ఆ బిల్లులు, ఈయమ్మైలూ కట్టటానికి ఆమె జీతం సరిపోదు. అందుకని తెలిసిన వారి దగ్గర అప్పులు చేస్తూ ఉంటుంది.

★★★

ఆ రోజు క్రిస్ చాలా సార్లు వినతకు మెసేజ్ చేసాడు. ఆన్ లైన్ లో ఉండి కూడా అతనికి జవాబు ఇవ్వలేదు వినత. అందుకు కారణం ఆమె కార్ ని ఆరోజు బ్యాంక్ వాళ్ళు సీజ్ చేసేసారు. కొన్ని నెలలుగా ఇన్స్టాల్మెంట్స్ కట్టకపోవడం వలన, బ్యాంక్ వాళ్ళ నోటీసులు ఖాతరు చేయకపోవడం వలన వారి చర్య తీసుకోక తప్పింది కాదు.

సోఫాలో అడ్డదిడ్డంగా కూర్చుని కంటిన్యువస్ గా తాగుతూనే ఉంది వినత. ఆమెకు మనసంతా విషాదం, ప్రపంచం మీద కోపం నిండిపోయాయి. అందుకే క్రిస్ మెసేజ్ లకు జవాబు వ్రాయలేదు.

ఇక తట్టుకోలేక క్రిస్ ఆమెకు మెసెంజర్ కాల్ చేసాడు.

విసుగ్గా, బాధగా మొబైల్ తీసి, "హలో..." అంది గరగరలాడుతున్న కంఠంతో.

"ఏమైంది వినతా, వంట్లో బాగుండలేదా?" క్రిస్ గొంతులో ఆతృత ధ్వనించింది.

"ఉహు, మనసు బాగాలేదు క్రిస్..." అంది ముభావంగా...

"అయ్యో, ఏమైంది?"

"ఏమీ లేదు. ఈ ఒంటరితనం భరించలేకపోతున్నాను. చచ్చిపోవాలనుంది క్రిస్..." బావురుమంది వినత.

"ప్లీజ్ వినతా... డోన్ట్ క్రై. నాకూ ఎవ్వరూ లేరు... నీ స్నేహం నాకు ఎంతో సాంత్వననిస్తున్నది. అయినా మీ ఇండియన్ ఫిలాసఫీ ప్రకారం ఆత్మహత్య మహాపాపం అంటారు కదా?"

"ముందూ, వెనకా ఎలాంటి సహాయమూ లేనప్పుడు, అదే శరణాగతి అవుతుంది. క్రిస్ నేను ఒక హెల్ప్ అడగాలని అనుకుంటున్నాను. నాకొక మూడు వేల డాలర్లు పంపించగలవా? మళ్ళీ వీలు వెంబడి ఇస్తాను..."

"డబ్బు కావాలా? ఓకే నో ప్రాబ్లమ్. నీ అకౌంట్ డీటైల్స్ ఇవ్వు. పంపిస్తాను... సరే, చాలా సమయం అయింది కదా, నీకు నిద్రపోయే టైమ్. రెస్ట్ తీసుకో... నాకు వర్కింగ్ టైమ్. రాత్రికి మాట్లాడతాను వినతా..." కాల్ కట్ చేసాడు క్రిస్.

'అయిదు!' కసిగా అనుకుంది వినత. అవును, వినత ఇలా డబ్బు పంపించిన వారిలో క్రిస్ అయిదో వాడు.

ఇంకో మెసెంజర్ బాక్స్ పాప్ అయింది.

"హాయ్ రాబర్ట్, హౌ ఆర్యూ?" మెసేజ్ చేసింది వినత.

★★★

మంచీ, చెడూ; స్వార్థం, నిస్వార్థం; స్నేహం ముసుగులో మోసం చేయటం అన్ని చోట్లా ఉన్నాయి. దానికి కుల, మత, జాతి, దేశ, లింగ వివక్ష లేనే లేదు. ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాలో ఇవి మరీ ఎక్కువ అయిపోయాయి. అందుకే తెలియని వారితో స్నేహం ఎప్పటికైనా ప్రమాదకరమే. ఆ విచక్షణ నశించినపుడు వినతలాంటి వారు మనుషుల్ని ఉపయోగించుకుంటూనే ఉంటారు, క్రిస్ లాంటి వారు నమ్మి మోసపోతూనే ఉంటారు.

★★సమాప్తం★★

★★ ఈ కథ ఎవరినీ నొప్పించటానికి కానీ ఎవరి మనోభావాలను గాయపరచటానికి కానీ వ్రాసింది కాదు. కొంతమంది ఫారినర్స్ ను, ఎన్నారైలనూ తమ స్వార్థానికి ఉపయోగించుకోవటానికి ఫేస్ బుక్ వంటి మాధ్యమాన్ని వాడుకుంటున్న కొందరు వ్యక్తులను చూసాక ఇలా వ్రాయాలన్న ఊహ కలిగింది.

★★★

Contd from Page ...

### చక్కని చుక్కవు ...

మక్కువ = ప్రేమ

నెయ్యము = స్నేహము

గ్రక్కున = త్వరగా, వెంటనే

వెక్కసము= విసుగు

అక్కజము= ఆశ్చర్యము

చుక్కలరాయఁడు = చంద్రుఁడు

వక్కణము = అందము

ఉక్కు మిగుల = అతిశయించ

ఎక్కిరింత= వాహనము

కకవికలు గాక = భ్రమలకు లోనవకుండ, కంగారు పడకుండ

వ్రాలు భక్తిని= పెంపైన భక్తిని



# Telugu Fine Arts Society

## Sankranthi Celebrations : January 2019

## Competition Results

| Fancy Dress Junior/ Sub-Junior | | |
|---|---|---|
| 1st | Srikar | Majeti |
| 1st | Srihith | Majeti |
| 2nd | Krish | Venkata |
| 3rd | Sharini | Vemireddy |
| 3rd | Rahini | Bachu |

| Telugu Vantalu | | |
|---|---|---|
| 1st | Sreedevi | Narayanappa |
| 2nd | Arunalatha | Tamma |
| 3rd | Sravanthi | Kuricheti |
| 3rd | Chandrakala | Adigopula |

| Posters Seniors | | |
|---|---|---|
| 1st | Anjali | Vishwanathan |

| Posters Juniors | | |
|---|---|---|
| 1st | Srija | Boddu |
| 2nd | Mahima | Bandi |
| 3rd | Saanvi | Gande |

| Muggulu Adults | | |
|---|---|---|
| 1st | Radhika | Dasari |
| 2nd | Soni Reddy | Gujjula |
| 3rd | Padma | Kadiyala |

| Muggulu Seniors | | |
|---|---|---|
| 1st | Anjali | Vishwanathan |

| Muggulu Juniors | | |
|---|---|---|
| 1st | Srija | Boddu |
| 2nd | Chinmayi | Pasunuri |
| 3rd | Anasuya | Jonnalagadda |

| Muggulu Sub-Juniors | | |
|---|---|---|
| 1st | Srikar | Majeti |
| 2nd | Pranavi | Jonnalagadda |
| 3rd | Sharini | Vemireddy |

| Telugu Reading Seniors | | |
|---|---|---|
| 1st | Laya | Neelisetty |
| 2nd | Pranav | Manikonda |

| Telugu Reading Juniors | | |
|---|---|---|
| 1st | Srija | Boddu |
| 2nd | Sudha Sravamthi | Manikonda |
| 3rd | Anirudh | Joginapalli |

| Telugu Reading Sub Juniors | | |
|---|---|---|
| 1st | Sharini | Vemireddy |
| 2nd | Puruhootika | Nookala |

| Telugu Poem Reciatation Senior | | |
|---|---|---|
| 1st | Pranav | Manikonda |
| 2nd | Akhila | Neelam |

| Telugu Poem Recitation Junior | | |
|---|---|---|
| 1st | Srija | Boddu |
| 2nd | Sudha Sravamthi | Manikonda |
| 3rd | Shiva Sai Teja | Kalva |

| Telugu Poem Recitation Sub-Juniors | | |
|---|---|---|
| 1st | Anwitha Sai | Poluri |
| 2nd | Harshika | Pasunuri |
| 3rd | Puruhootika | Nookala |

| Telugu Speaking Seniors | | |
|---|---|---|
| 1st | Pranav | Manikonda |
| 2nd | Laya | Neelisetty |

| Telugu Speaking Junior | | |
|---|---|---|
| 1st | Sudha Sravamthi | Manikonda |
| 2nd | Abhiram | Tammana |

| Telugu Speaking Sub Juniors | | |
|---|---|---|
| 1st | Puruhootika | Nookala |
| 2nd | Anwitha Sai | Poluri |
| 3rd | Sharini | Vemireddy |

**విజేతలకు అభినందనలు**

తెలుగు పోటీలకు బహుమతులను స్పాన్సర్ చేసిన శ్రీమతి రాధ కాశీనాథుని గారికి కృతజ్ఞతలు

# TFAS సంక్రాంతి సంబరాలు - చిత్ర మాలిక






















## చిరునవ్వుతో

– రాధేయ

సాగే జీవితం అవధులెరుగక సాగనీ సాగనీ
ఆగని మరణం వేగం మరువక నా దరికి రానీ రానీ
ఆశయఖడ్గంతో ధ్రుఢ సంకల్పంతో
ఎదిరించనా ఎన్నిటినైనా చెదరని చిరునవ్వుతో

కష్టాల్ నష్టాల్ ఏరులై పారని
సుఖాల్ దుఃఖాల్ వరదలై పొంగనీ
శిలా హృదయం నయన ద్వారమున కరగనీ
తుడిచేయనా అన్నిటినీ ఒకే ఒక్క చిరునవ్వుతో

పాపాల్ పుణ్యాల్ పాములై కాటేయనీ
అందాల్ బంధాల్ తీగలై వాటేయనీ
నా కర్మ పాశం స్వధర్మ గీతం చాటున మట్టు పెట్టనీ
తెగించి హరించనా అన్నిటినీ భీతిని కానని చిరునవ్వుతో

లోకులు పీకలు ఎత్తి శపించనీ తిట్టనీ
మనుషులు కల్మషులై నన్ను మట్టు పెట్టనీ కొట్టనీ
సహస్ర తిమిరాలకు శతసహస్ర గ్రహణాలకు బలి అవ్వనీ
చీకటిని చీల్చి తిరిగి ఉదయించనా ఉఅమనా నా చిన్ని చిరునవ్వుతో

చేరే గమ్యం తెలియకున్ననూ నడుస్తా ధైర్యంగా
కోరే విజయం చేరువకున్ననూ పయనిస్తా శాంతంగా
వెలిగే రవి కిరణం నేను ఆరని జ్వాలను నేను
పడి లేచే కెరటం నేను పరిగెత్తే తురగం నేను
సాగిపోతా నమ్మిన పథానా ఒంటరి బాటసారినై
ఆగిపోవా ప్రపంచాలు నన్ను చూసి ఆశ్చర్యచకితులై

వరించే విజయాలు గడ్డి పరకలు
సన్మానించే ప్రశంసలు పేడ పిడకలు
నా హృదయాంతరాన భావం, కవిత్వం నిప్పు కణికలు
నా కలం ప్రసవించే పదాలు నీహార మాలికలు

సంతోషాలు పెరగనీ, బాధలు దరికి చేరనీ
ఆప్యాయతలు కురవనీ అనురాగాలు మెరవనీ
ఆదరిస్తా అన్నిటినీ విశాల హ్రుదయంతో
ఆనందిస్తా ప్రతీ నిమిషాన్నీ సంఘటననీ
చిరునవ్వుతో....నా చిన్ని చిరునవ్వుతో

## లోలోపల ఉన్నాడు శివుడు

– రాధేయ

చీకటి చేరిన కన్నుల దొంతరకు కనపడడు
శబ్ద వాకిట నిలచిన కర్ణములకు వినపడడు
అజ్ఞాన సార మనో తరంగాలకు అందడు
లోలోపల ఉన్నాడు శివుడు

వినువీధిలో నల్దిక్కులలో ఎంత వెతికినా దొరకడు
నిశీధిలో సమాధిలో ప్రజ్వల జ్వాలకు ఆద్యుడు
తలపుల జలధిలో నిత్య భస్మమునకు భాద్యుడు
లోలోపల వున్నాడు శివుడు

జగత్తున లయమునకు అగ్ర కారకుడు
జీవితమున విలయమునకు ఆజ్య ధారకుడు
భవ్య భవిత ఆలయమునకు నిత్య పోషకుడు
లోలోపలున్నాడు శివుడు

మన ఆశలకు ఆలోచలనలకు ప్రతిబింబమైనవాడు
రాగ ద్వేషాలకూ ప్రతీ చర్యలకూ ప్రతిచర్యైనవాడు
మనః ఆజ్ఞలకూ మనోజ్ఞలకూ ప్రతిశ్రవం తెలుపువాడు
లోలోపలున్నాడు శివుడు

తప్పిదాలకూ పరజయాలకూ ఒడిదుడుకులకూ
సకాల భంజకుడు
ఒప్పులకూ గొప్పలకూ వరించు విజయాలకూ
ప్రధమ రంజకుడు
మేనిలో, మనస్సులో, బుద్ధిలో, ఆత్మలో, నీలో,
నాలో సకలం కలడు
లోలోపలున్నాడు శివుడు



# TFAS సంక్రాంతి సంబరాలు - చిత్ర మాలిక









# పరుగు

– నోరి రాధిక

ప్రియమైన నాన్నకు,

చాలా రోజుల తర్వాత వుత్తరం రాయటానికి ప్రయత్నం చేస్తున్నాను. అసలు ఈమధ్య ఫోన్లలో మాట్లాడటం బాగా అలవాటైపోయి ఇలా వుత్తరం రాయాలంటే ఏదో కొత్తగా, తమాషాగా వుంది. కానీ నా మనసులోని భావాలన్నీ వివరంగా చెప్పాలంటే ఫోనులో కంటే ఇలా కాగితమే బాగుంటుంది అనిపించింది. అదీగాక చాలా రోజుల తర్వాత ఈమాత్రం టైము దొరికింది. అందుకే కాగితం, కలం తెచ్చుకుని ఇలా కూర్చున్నాను. మీ కోడలు ఇంకా హాస్పిటల్ లోనే వుంది. నార్మల్ డెలివరీ కాబట్టి బహుశా రేపు ఇంటికి పంపిచేస్తారు. ఇప్పటిదాకా హాస్పిటల్ లో వాళ్ళ దగ్గరే వుండి ఇప్పుడే ఇంటికి వచ్చాను. ఎలాగైనా మీకు ఈ వుత్తరం ఇవాళ రాయాలని ఇదుగో, ఇలా బలవంతంగా కూర్చున్నాను. చిన్నవాడు చాలా బాగున్నాడు. ఎంతో ముద్దొస్తున్నాడు. అందరూ నా పోలికే అంటున్నారు. సమయానికి మీరు, అమ్మ ఇండియా వెళ్ళాల్సివచ్చింది కానీ లేకపోతే మీరు కూడా ఈ సమయంలో ఇక్కడే వుండేవారు. మీ మనవడిని చూసి ఎంతో ఆనందించేవారు. వాడిని చూస్తున్నకొద్దీ నాలో ఏవేవో ఆలోచనలు వస్తున్నాయి. చూడటానికి వేలెడంత లేడు. కానీ ఎన్ని పెద్ద పెద్ద బాధ్యతలు తీసుకొచ్చాడో నాకోసం! కానీ ఆ బాధ్యతలలలోనే ఏదో తెలియని ఆనందం, ఎంతో తృప్తి. నాకు తెలుసు, నేను పుట్టినపుడు మీరు కూడా ఇలాగే ఆనందించివుంటారు. ఆనందంతో పాటు బాధ్యతలని కూడా మీరు చాలా బాగా నిర్వహించారు. నేను కూడా ఈ బాధ్యతల నిర్వహణకి అప్పుడే అనేక పథకాలు వేయటం మొదలెట్టేసాను. కానీ నాన్నా! పిల్లల బాధ్యతల విషయంలో మనిద్దరి గమ్యాలు ఒకటే అయివుండచ్చు. కానీ ఆ గమ్యాన్ని చేరే మార్గాలు మాత్రం మనిద్దరికీ పూర్తిగా వేరు. నాన్నా! చిన్నప్పటి నుండీ ఎన్నోసార్లు ఎన్నో విషయాలు మీకు చెప్పాలని నేనెంతో అనుకున్నాను. కానీ పిల్లలకుండే సహజమైన భయం, సంకోచాల వలన ఆపనెప్పుడూ జరగలేదు. ఆ భావాలు, బాధలు, నా మనసు లోతుల్లో అణిచేసాను. కానీ ఇవాళ ఎందుకో అవన్నీ బయటికి చెప్పుకోవాలని అనిపిస్తోంది. అందుకే ధైర్యాన్ని కూడదీసుకుని ఇలా వుత్తరం రాయటం మొదలెట్టాను. అసలు మనసు లోని భావాలను ఏమాత్రం సంకోచం లేకుండా స్పష్టంగా చెప్పాలంటే ఒక్కొక్కసారి ప్రత్యక్షంగా కంటే పరోక్షంగానే ఇంకా బాగుంటుంది.

నాన్నా! తల్లిపాలు తాగిన పిల్లలు చాలా తెలివికలవారు అవుతారని, బాగా చదువుతారని, పెద్ద పేరున్న యూనివర్సిటీలలో ఎడ్మిషన్ తెచ్చుకోగలరని, అన్నిటికంటే ముఖ్యం, అందరిలోనూ ముందుగా వుంటారని, నాకు ఎక్కువ రోజులు తల్లిపాలు ఇవ్వాలని అమ్మ మందులు అవీ తీసుకుని నా చిన్నప్పుడు చాలా తిప్పలు పడిందిట. అంటే అందరిలోనూ నన్ను ముందు వుంచాలన్న తపన నేను పుట్టినప్పటినుండే మొదలయిందన్నమాట. తల్లిపాల వలన మంచి ఆరోగ్యం వస్తుందన్న విషయం కంటే పెద్ద పెద్ద పేరున్న యూనివర్సిటీలలో సీట్లు సంపాదించుకోగలరన్న ఆశలే అమ్మని ఎక్కువ ఆకర్షించాయనుకుంటాను. ఎందుకంటే వాళ్ళ ఫేమిలీలో అమ్మ తోబుట్టువుల పిల్లలందరూ చాలా తెలివైనవాళ్ళుట. చదువులో ఎప్పుడూ ఫస్టున వుంటారట. పెద్దయిన తర్వాత వాళ్ళలాగే నేను కూడా పెద్ద చదువులు పెద్ద పేరున్న చోట్లలో చదవాలని మీరిద్దరూ నా చదువు విషయంలో చాలా జాగ్రత్త పడేవారు. చిన్న క్లాసుల నుండి పెద్దయి కాలేజ్ కు వెళ్ళేదాకా చదువులో ఎప్పుడూ నేను ఫస్టున వుండాలని కోరుకునేవారు. ఒక్క కోరికే కాదు, దాని కోసం మీరు హైరాన పడి నన్ను హైరాన పెట్టేవారు. ఒక్కసారి పొరపాటున ఏ సబ్జెక్టులోనైనా కొంచెం గ్రేడు తక్కువ వస్తే ఇంక ఆరోజు ఇంట్లో అయ్యే గొడవ అంతా ఇంతా కాదు. తోటి ఇండియన్ పిల్లలందరూ బాగా చదువుతున్నారు, నువ్వు వారందరికంటే ఇంకా బాగా చదవాలి అని చిన్నప్పటినుండీ మీ స్నేహితుల పిల్లలతో వంతులు వేసేవారు. తమ పిల్లలు బాగా చదువుకోవాలని, బాగా వృద్ధిలోకి రావాలని తల్లితండ్రులు కోరుకోవటంలో తప్పు లేకపోయినా ఆ ఒత్తిడి వారిమీద పెట్టటం, వేరేవారితో వారిని పోల్చటం, దానికోసం అస్తమానం వారి వెంట పడటం ఉచితమేనా?

చదువొక్కటే కాదు, వేరే విద్యలలో కూడా నేను అందరిలోనూ ఉన్నతంగా వుండాలని మీకు చాలా కోరికగా వుండేది. తల్లితండ్రులుగా పిల్లల గురించి అలా కోరుకోవటంలో ఏమీ తప్పు లేదు. కానీ దానికోసం ఆ పిల్లల శక్తిసామర్థ్యాలు, ఆసక్తి ఏమాత్రం చూడకుండా, వారిని ప్రతి విషయంలోనూ తొయ్యటం తప్పు. నాకు చిన్నప్పటి నుండీ స్పోర్ట్స్ లో ఏదో చిన్న ప్రవేశమే తప్ప ఎటువంటి ప్రావిణ్యతా ఏమాత్రమూ వుండేది కాదు. అసలు ఏ స్పోర్ట్స్ తోనూ ప్రమేయమేదీ లేకుండా ఒక మూల ఒంటరిగా ఏదైనా పుస్తకం చదువుకుంటూ కూర్చుంటే ఆనందంగా వుండేది నాకు. కానీ మీ స్నేహితుల పిల్లలు స్పోర్ట్స్ లో ఛాంపియనులు అయ్యారని, స్పోర్ట్స్ కోటా లో మంచి మంచి యూనివర్సిటీలలో వాళ్ళకి సీట్లు దొరికాయని నాకు లేని ప్రావీణ్యతని ఎక్కడనుండి తేగలను నేను? అక్కడికీ మీ పోరు పడలేక సాకరు, టెన్నిసు, బాస్కెట్ బాల్ లాంటి గేములన్నీ మొదలైతే పెట్టాను కానీ దేంట్లోనూ రాణించలేకపోయాను. స్పోర్ట్స్ లో వుండాల్సిన శక్తిసామర్థ్యాలు నాకు కొంచెం కూడా లేవు.

అసలే నేను అంత మాటకారిని కాదు. తమ వాగ్ధాటితో ఎదుటివారిని మంత్రముగ్ధులను చేసే చాకచక్యం నాకు లేదు. అందుకే మీ పోరు పడలేక నేను డిబేట్లు వాటిల్లో పాల్గొన్నా, విపరీతమైన ఆత్మన్యూనతతో నిండివున్న నేను ఎప్పుడూ ఏ డిబేట్లలోనూ గెలవలేదు. ఆత్మవిశ్వాసంతో సరిగ్గా మాట్లాడటం కూడా రాని నాకు పోటీలలో గెలిచేంత వాగ్ధాటి ఎక్కడిది? గెలుపు సంగతి దేవుడెరుగు, అసలు స్టేజ్ ఎక్కి నలుగురి ముందూ ధైర్యంగా మాట్లాడాలంటేనే నాకు కాళ్ళు వణికేవి. పైగా మాటిమాటికీ ఇలా రకరకాల పోటీలలో పాల్గొనటం, వాటిల్లో ఓడిపోవటంతో నాలో


India's Biggest
Property Show
is back in New Jersey!
20+ BUILDERS
80+ PROJECTS
WIDE RANGE OF APARTMENTS
VILLAS & OPEN PLOTS
13TH EDITION IN USA
2019
Gruhapravesh
TM
by indiaproperty.com
INDIA'S BIGGEST PROPERTY SHOW
MAY 4th & 5th
10 AM - 8 PM
CROWNE PLAZA - EDISON
2055 Lincoln Highway, Edison, NJ 08817
FREE ENTRY &
CAR PARKING
Choose Projects From:
Ahmedabad | Amaravathi | Bengaluru | Chennai | Chikmagalur | Coimbatore | GIFT City | Hyderabad | Kochi
Kolkata | Kozhikode | Mangaluru | Mumbai | Mysuru | Nagpur | NCR | Pune | Thrissur | Vizag | Warangal
APARNA
Lead the future
BRIGADE
LODHA
mantri
ozonegroup
KANAKIA
Frontier
MY HOME GROUP
PURAVANKARA
RAMKY
GKRS
For Enquiries: +1 408-901-9579 | +91 9052264545 | events@indiaproperty.com
Brought to you by indiaproperty.com
We get you Home
QuikrHomes

---


AAA CHECKER
(Airport Taxi & Limo Services)
Driver: కృష్ణ
NJ: (732) 486-5161
PA: (267) 461-0008
24/7 Pickup/Drop off to
Newark, JFK, Laguardia
and Philadelphia airports
Airports: 10% off
www.aaachecker.com
aaachecker@gmail.com
Tours:
NIAGARA FALLS,
WASHINGTON D.C
VISA
DISCOVER
Driving Lessons also available

ఏమూలో మిగిలివున్న ఆ కాస్త ఆత్మవిశ్వాసం కూడా విరిగి వెయ్యి చెక్కలైంది. నా శక్తిసామర్థ్యాన్ని గ్రహించి నా హద్దుల్లో నేను వుంటే నాకు చేతనైన విద్యలలోనే నేను అడుగు పెట్టేవాడిని. అప్పుడు నాది ఇలా గెలుపు అన్నది తెలీని జీవితం అయ్యేది కాదు. అలా కాకపోయేసరికి అడుగు పెట్టినచోటల్లా ఓటమే ఎదురయింది నాకు. అలా మాటిమాటికీ ఎదురైన ఓటమి నన్ను ఇంకా అసమర్థుడిగా మార్చేసింది.

సంగీతమంటే చిన్నప్పటినుండీ నాకు ఇష్టమే! కానీ అది వినడం వరకే! పాడటానికి నాకు కంఠమూ లేదు, నేర్పరితనం అంతకంటే లేదు. ఈ విషయం మీరు అర్థం చేసుకునేవారు కాదు. డబ్బు దండగ, టైము వేస్టు అవటం తప్ప నేను సంగీతం నేర్చుకోవటం వల్ల ఏమీ సాధించలేకపోయాను. అలాగే డాన్సు కూడా. నాకు డాన్సు చూడటం, చూసి ఆనందించటం ఇష్టమే! కానీ డాన్సు చేయగల శక్తి నాకు లేదు. కళలన్నవి దేవుడిచ్చే వరాలు. అవి అందరికి లభించవు. సాధన చేసి ప్రావీణ్యత సంపాదించటానికయినా మొదలు పెట్టడానికి అసలు కొంచెం అయినా శక్తి వుండాలి కదా! అసలే డాన్సు చేయటం సరిగ్గా రాదు. దానికి తోడు అంత నిర్దోషంగా లేని నా శరీరాన్ని ప్రదర్శిస్తూ నలుగురిలో నాట్యం చెయ్యాలంటే నాకు తగని సిగ్గుగా వుండేది. అయినా మీరు నా మాట వినేవారు కాదు. ఎందుకంటే మీ స్నేహితులు, చుట్టాల పిల్లలందరూ మ్యూజిక్ తోపాటు డేన్సు కూడా నేర్చుకుంటున్నారు, ప్రదర్శనలు ఇస్తున్నారు, కాబట్టి నేను కూడా నేర్చుకోవాలి. అంతే తప్ప నాకిష్టం ఉందా లేదా అన్న విషయానికి మీరెప్పుడూ ప్రాముఖ్యత ఇవ్వలేదు. అందుకే ఏదో మీ తాపత్రయమే తప్ప ఈ కళలలో నేనేమాత్రమూ రాణించలేకపోయాను. అందుకే నలుగురిలోనూ నవ్వులపాలు అవటం తప్ప ఎప్పుడూ నాకేమీ మిగలలేదు.

ప్రతివారికి వారి వారి స్వంత అభిరుచులు, కోరికలు వుంటాయి. కలలు, గమ్యాలు వుంటాయి. అందరి శక్తిసామర్థ్యాలు ఒకేలాగా వుండవు. అలాంటప్పుడు నేను నాలాగానే వుంటాను కానీ వేరేవారిలాగా ఎందుకు వుంటాను? ఎందుకు వుండాలి? ఈ విషయం మీకెందుకు తోచలేదో నాకు తెలీదు. కానీ నా మీద మీరు తీసుకొచ్చే ఈ ఒత్తిడి మాత్రం నాకు భరించశక్యంగా వుండేది కాదు. ప్రతీ విషయంలోనూ ఈ పోటీ చెల్లదు. అందరు అన్ని విషయాలలోనూ నేర్పరులు ఎన్నటికీ కాలేరు. అలాగే అందరికంటే అన్ని విషయాలలోనూ అస్తమానూ మనమే ముందు వుండాలి అన్న ఆలోచన కూడా అంత ఆరోగ్యకరం కాదు. ఎందుకంటే అప్పుడది ఒక మంచి పోటీలా కాకుండా అత్యంత అపాయకరమైన స్వార్థంలాగా మారుతుంది. అందుకే చిన్నప్పటినుండీ ఈ వంతులు, పోటీలలో పెరిగిన నేను నాకు తెలీకుండానే వీటన్నిటి మీద ద్వేషం పెంచుకున్నాను. మనం మనంలాగా నేచురల్ గా, ఫ్రీగా వుండాలి కానీ వేరేవాళ్ళతో పోల్చుకుంటూ వాళ్ళలాగా కానీ, వారికంటే ఉన్నతంగా కానీ ఉండాలన్న తాపత్రయం ఎందుకు? ఈ వంతులకి, పోటీలకి ఇంక అంతం ఎక్కడ?

చిన్నప్పుడు నాకంతగా తెలియకపోయినా పెద్దయిన కొద్దీ ఈ భావాలన్నీ ఎప్పుడూ నాలో చెలరేగుతూ వుండేవి. మిమ్మల్ని ఎదిరించాలంటే నాకు భయం. అసలు మీముందు మీకు వ్యతిరేకంగా ఏదన్నా అనటానికే నోరు తెరుచుకునేది కాదు నాకు. అలా అని మీ ఆకాంక్షలన్నీ తీర్చాలన్న ఆసక్తి, తీర్చగల శక్తి నాకు వుండేవి కావు. ఈ రెండింటి మధనంలో నేను మానసికంగా నలిగి నలిబిలి అయ్యేవాడిని. అసలే నేను అంత ఆత్మవిశ్వాసం వున్న మనిషిని కాను. దానికి తోడు నా చదువు, నడవడిక, ప్రవర్తనల మీద మీరు అనుక్షణం పెట్టే ఆంక్షలు, నామీద మీకున్న అనేక ఆకాంక్షలు, వాటన్నిటినీ తీర్చలేనేమోనన్న నా భయాలు, తీర్చకపోతే ఎలా అన్న శంకలు, వీటన్నిటి మధ్య నా వ్యక్తిత్వం నలిగి ముడుచుకుపోయింది. అందుకే మీ భయానికి కూర్చున్న చోటు నుండి కదలకుండా ఎప్పుడూ చదువుతూవుండటం వలన చదువులో ఎప్పుడూ ఫస్టున వుండే నేను ఆత్మవిశ్వాసంలో ఎక్కడో అడుగున వుండేవాడిని. ధైర్యంగా నలుగురిలో నిలబడాలంటే కూడా నాకు ఆత్మస్థైర్యం వుండేది కాదు. పెద్దయిన తర్వాత ఈ భయాన్ని, అభద్రత నీ మనసు అడుగుల్లో దాచేసి బైటికి నిబ్బరంగా వున్నట్లు నటించటాన్ని అలవాటు చేసుకున్నాను. కానీ మనసు లోతుల్లో తొంగి చూస్తే నేను చాలా పిరికివాడిని. అసమర్థుడిని. చదువు తప్ప ఇంకా వేరే ఏదీ తెలియని నూతిలోని కప్పని.

ఇంత ఊగిసలాడే వ్యక్తిత్వం తో వున్న నేను అసలు ఇవాళ ఈమాత్రంగా కూడా ఉంటానని ఏమాత్రం అనుకోలేదు. నాకు తెలుసు, నన్ను డాక్టర్ని చేయాలని మీరు చిన్నప్పటినుండీ చాలా కోరుకున్నారు. ఎందుకంటే మీ చుట్టాలు, స్నేహితుల పిల్లలందరూ మెడిసన్ చదివి డాక్టర్లయ్యారు. అందుకని మీ అబ్బాయి కూడా డాక్టరే అవ్వాలి. నలుగురిలో మీ స్టేటసు ఇంకొక మెట్టు పైకెక్కాలి. పైగా మీ దృష్టిలో డాక్టర్ల సంపాదనే వేరు. సంఘంలో వారి పరపతే వేరు. కానీ చిన్నప్పటి నుండీ నాకు సైంటిష్టుని అవ్వాలని వుండేది. బయటి ప్రపంచంతో ఏ సంబంధం లేకుండా, బయటివారితో ఏ ప్రమేయం లేకుండా, చక్కగా నా లేబ్ లో నేను ప్రయోగాలు చేసుకుంటూ వీలైతే సమాజానికి ఉపయోగపడేదేదైనా కనిపెట్టచ్చు అని చాలా కలలు కనేవాడిని. కానీ నా కోరిక తీరలేదు. ఎందుకంటే మళ్ళీ మీ ఉద్దేశాలు, కోరికలు నామీద రుద్దబడ్డాయి. ఇలా మన కోరికలని, ఆసక్తులని చంపుకుని ఎంతకాలం ఎదుటివారి కోసం బతుకుతాం? ఇలాగే జీవితం కొనసాగిస్తే కొన్నాళ్ళకి అసలు మనకేం ఇష్టమో మనమే మర్చిపోతాం. నేను కూడా అలాగే నా సైంటిష్టు కోరికను మనసు లోపల ఎక్కడో నొక్కేసి, దాని సంగతి పూర్తిగా మర్చిపోయి మెడిసన్ లో జాయిన్ అయ్యాను. కానీ ఒక్క చదువులో తప్ప ఇంకా వేరే దేంట్లోనూ కేవలం ఏదో కొంచెం ప్రవేశమే తప్ప ఎటువంటి ప్రావీణ్యతా లేని నాకు పెద్ద పెద్ద పేరున్న యూనివర్సిటీలలో ఎడ్మిషన్ రాలేదు. ఏదో ఒక మారుమూల వూళ్ళో ఏ పేరూ లేని, ఎవరికీ తెలియని ఒక మెడికల్ కాలేజ్ లో ఎడ్మిషను దొరికింది. నాకు తెలుసు, మీరు చాలా ఆశాభంగం చెందారు. అయినా ఇంక చేసేదేమీ లేదు కాబట్టి మీ కోరికలో కనీసం సగం అన్నా తీరిందని సరిపెట్టుకున్నారు. సరే, మంచో, చెడో, మెడిసన్ లో చేరిన తర్వాత ఇంక చేరేసాను కాబట్టి శ్రద్ధగా చదివాను. అయినా మానవ సేవ చేయటానికి సైంటిష్టయితేనేం, డాక్టరయితేనేం? మెడిసన్ అయిన తర్వాత రోగులతో డైరెక్టు ఇంటరాక్షన్ లేని రేడియాలజీ లో రెసిడెన్సీ చేసాను. ప్రాణం వున్న మనుషుల తో కాకుండా ప్రాణం లేని

# TFAS Trimurthy Day Celebrations



















వారి ఇమేజ్ లతో అనుక్షణం కుస్తీలు పట్టే ఉద్యోగాన్ని ఎన్నుకున్నాను. అమ్మయ్య, ఎవ్వరితోనూ డైరెక్టుగా మాట్లాడక్కరలేదు, ఈ ఎక్సరేలతో తప్ప, అసలు రోగుల ముఖమే చూడక్కరలేదు అనుకుని ఎప్పుడూ హాయిగా ఫీల్ అయ్యేవాడిని. నా మనసులోని ఈ అలజడి మీకేమాత్రము తెలియదు. మీరు కోరుకున్నట్లుగా ఆదాయం, సంఘంలో గౌరవం పుష్కలంగా వున్నాయి కాబట్టి మీరిద్దరూ కూడా సంతృప్తిగానే వున్నారు.

డాక్టరుగా, ఫరవాలేదు, మంచి పేరే తెచ్చుకున్నాను. దీనికి కారణం డబ్బుతో సంబంధం లేకుండా ఇతరులకు సేవ చేసి వారి జబ్బులను నయం చేయగల శక్తి నాకు వుండటమే! కానీ దీనికంటే కూడా ముఖ్య కారణం నేను రోగుల తో ఎప్పుడూ ముఖాముఖీ కలిసే అవసరం లేకపోవటమే అని చాలామందికి తెలీదు. ఒక డాక్టరుగా కావలిసిన పరిజ్ఞానమైతే వుంది కానీ రోగుల తో చక్కగా మాట్లాడగలగటం, అవసరమైతే వారితో అరుచికరమైన విషయాలని కూడా వారి మనసుని నొప్పించకుండా చెప్పగల మాటల చాతుర్యం నాకు లేదు. ఇలాగే నా భయాలని, బలహీనతలని మౌనమనే దుప్పటితో కప్పి దాచుకునేవాడిని. నా మౌనాన్ని అందరూ గంభీరమనుకునేవారు. నా పిరికితనాన్ని, తటపటాయింపుని చూసి అందరూ చాలా నెమ్మదస్తుడు, దేంట్లోనూ గభాల్న దూకడు, ఆలోచన ఎక్కువ అనుకునేవారు. ఈ పైన పటారం లోన లొటారం సంగతి ఎవరికీ తెలిసేది కాదు.

కానీ నామీద మీ ఆశల ప్రవాహం అంతటితో ఆగలేదు. ఆతర్వాత పెళ్లి విషయం వచ్చినపుడు కూడా డాక్టరునే పెళ్లి చేసుకోవాలని మీరు పట్టుపట్టారు. అసలు మీకు ఈ డాక్టర్ల పిచ్చి ఇంతగా ఎందుకుందో నాకు తెలీదు. గౌరవప్రదమైనవి, ఆదాయం ఎక్కువగా వున్న వృత్తులు ఇంకా చాలా వున్నాయి. అయినా ఈ డాక్టర్ల గ్లామరు అమెరికాలో మన ఇండియన్సుకే ఎక్కువగా ఉందేమో! మీకు తెలిసిన వాళ్ళ డాక్టర్ల పిల్లలందరూ డాక్టర్లనే చేసుకున్నారు, అప్పుడే కుటుంబ గౌరవం ఇంకో మెట్టు పెరుగుతుంది అని మీ అభిప్రాయం. సరే, మీరు చూపించిన అమ్మాయిలో డాక్టరు అని తప్ప నాకు నచ్చని విషయాలేమీ లేవు. అందుకే ఈ పెళ్లి వలన నేను కూడా సంతోషంగానే వున్నాను. కాకపోతే రాత్రి పగలు తేడాలు లేకుండా డ్యూటీలు చేసి అలసి సొలసి ఇంటికి వస్తే భార్య కూడా డ్యూటీకి వెళ్ళటం వలన ఖాళీ ఇల్లు స్వాగతం చెప్పే బదులు కనీసం ఒక కప్పు కాఫీ ఇవ్వటానికయినా ఇంట్లో ఎవరన్నా వుంటే బాగుండేది అని ఎన్నోసార్లు అనుకున్న మాట మాత్రం నిజం. ఇలాంటి చిన్న చిన్న విషయాలు తప్ప నా వైవాహిక జీవితం బాగానే గడిచింది

నాన్నా! ఇలా మిమ్మల్ని, అమ్మని విమర్శిస్తున్నానని అనుకోకండి. మీరిద్దరూ ఎంతో శ్రమ పడి, క్రమశిక్షణతో నన్ను పెంచటం వలనే ఈనాడిలా డాక్టరునవ్వగలిగాను. మంచి వృత్తిలో వున్నాను. సంఘంలో గౌరవనీయమైన స్థానంలో వున్నాను. ఈ విషయం నేనెప్పుడూ మర్చిపోలేను. కానీ క్రమశిక్షణ వేరు, ఎదుటివారి ఇష్టాయిష్టాల్ని పట్టించుకోకుండా అస్తమానూ వారు తమ అధీనంలోనే వుండాలని ఆంక్షలు పెట్టడం, వారి మీద తమ కోరికలు రుద్దటం వేరు. ఈ రెండింటిలోనూ మీరెప్పుడూ తేడా చూపించలేదు. అయినా అనుక్షణమూ ఎవరితోనో పోల్చుకుంటూ, వారిలాగా వుండాలి, లేక వారికంటే ఇంకా ఎక్కువగా వుండాలి అని మన స్వంత అభిరుచులను అణచుకొని ఎవరికోసమో అబద్ధపు బతుకు బతకటం నాకు నచ్చదు. వారితోనూ, వీరితోనూ పోల్చుకుంటూ పోతే ఇంక ఆ పోటీకి అంతే వుండదు. ఎందుకంటే ఈ ప్రపంచంలో ఒకరిని మించినవారు ఇంకొకరు ఎప్పుడూ వుంటూనే వుంటారు. అయితే మరి మనం మనంగా ఇంక ఎప్పుడు బతుకుతాం? మన పిల్లలు మంచి చదువులు చదవాలి, అందరికంటే వున్నత స్థానంలో వుండాలి, వృద్ధిలోకి రావాలి అని కోరుకోవటంలో ఏమీ తప్పు లేదు. కానీ దానికోసం అస్తమానూ వారి వెంట పడి, వారి శక్తిని గుర్తించకుండా వారిని న్యూనత పరుస్తూ, ఎప్పుడూ అన్యులతో పోలుస్తూ, అందరికంటే నువ్వే ముందున వుండాలి అన్న అర్థం పర్థం లేని పోటీలకి వాళ్ళని ప్రోద్బలం చేయటం మాత్రం సరియైన పద్ధతి కాదు. కనీసం నాకు అలా అనిపించేది. పిల్లలకి సరైన దారి చూపిస్తూ, వారి ఆసక్తులను గమనిస్తూ వారికి గైడెన్సు ఇవ్వటం వేరు, తమ ఆలోచనలని వారిపై రుద్దుతూ, వేరేవారితో వారిని పోలుస్తూ వారి ఆలోచనలని, చలనాన్ని డిక్టేట్ చెయ్యటం వేరు. క్రమశిక్షణ మనిషి పురోగమనానికి దోహదం చేయాలి కానీ వారి స్వేచ్ఛని ఆటంకపరుస్తూ, వారి వ్యక్తిత్వాన్ని ముడుచుకునేలా చేయకూడదు. అందుకే మీరు పెట్టే ఆంక్షలు, నామీద తీసుకొస్తున్న వత్తిడుల వెనక నామీద మీరు పెట్టుకున్న ఆశలు, నా ఉన్నతిని కాంక్షిస్తున్న మీ కోరికలు నాకు తెలిసినా, నా కోరికలను చంపుకుని అస్తమానూ ఎవరో ఒకరితో పోటీబడటం, ఎవరో ఒకరితో పోల్చుకోబడటం నాకు నచ్చేవి కావు. అనుక్షణం నా మనసులో రగిలే ఈ ఆంతరంగిక మధనంలో నా ఆత్మవిశ్వాసం పూర్తిగా నలిగి చిన్నాభిన్నమైపోయింది. నా ఆత్మబలం ముక్కలుముక్కలైపోయింది. అందుకే మా అబ్బాయిని నేను అలా పెంచకూడదని నిర్ణయించుకున్నాను. వాడి పట్ల నాకున్న కోరికలను వ్యక్తపరిచేముందు వాడి అభిరుచులేమిటో అని ఆలోచిస్తాను. ఏ విషయంలోనైనా సరే, నాకు కాదు, వాడికి ఆసక్తి ఉందా లేదా అని ముందు ఆలోచిస్తాను. వాడికి అన్ని విషయాలలోనూ పూర్తి స్వాతంత్ర్యాన్ని ఇస్తాను. అందుకే అన్నాను నాన్నా, పిల్లల పెంపకం విషయంలో మనిద్దరి గమ్యాలు ఒకటైనా వాటి దారులు వేరని. నా ఈ ప్రయత్నంలో నాకు విజయం లభించాలని దీవించండి నాన్నా! మీకు, అమ్మకి నా నమస్కారములు. మీరిద్దరూ ఇక్కడికి ఎప్పుడు తిరిగి వస్తారని మేం ఇద్దరం ఎంతో ఆతురతతో ఎదురుచూస్తున్నాము. ఆడుకోవటానికి మీకు ఇప్పుడు ఒక అందమైన బొమ్మ కూడా వుంది ఇక్కడ. నేను వ్యక్తపరచిన అభిప్రాయాలని తప్పుగా అర్థం చేసుకోరన్న నమ్మకంతో,

మీ అబ్బాయి,

రాంబాబు

ఉత్తరం చదివి ఒక్కసారి గట్టిగా వూపిరి పీల్చుకున్నాడు శ్రవణ్. తను చదివినదంతా పూర్తిగా ఆకళింపు చేసుకోవటానికి కొన్ని క్షణాలు పట్టింది.

"నాన్నా! దేనికోసమో స్టడీ రూం లో వెతుకుతుంటే పుస్తకాల మధ్య ఈ ఉత్తరం కనిపించింది" అన్నాడు ఉత్తరాన్ని వాళ్ళ నాన్నకిస్తూ.

# TFAS Trimurthy Day Celebrations
















రాంబాబు ఉత్తరాన్ని ఒక్కసారి గబగబా చదివేసాడు. ఒక్కసారి ఏవేవో జ్ఞాపకాల వెల్లువలో మునిగి ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. చెమర్చిన కళ్ళని మెల్లిగా తుడుచుకున్నాడు.

"ఇది తాత దగ్గర వుండాలి కానీ మన స్టడీ రూం లో ఉందేమిటి నాన్నా?" అని అడిగాడు శ్రవణ్.

రాంబాబు ఒక్కసారి తలెత్తి కొడుకు వైపు చూసాడు. గట్టిగా వూపిరి పీల్చుకున్నాడు. "రాయటమైతే రాసాను కానీ నాన్నకి ఇది పంపలేదు నేను" అన్నాడు మెల్లిగా. "మనసు లోని బాధ కాగితం మీద పెట్టగానే కాస్త తగ్గింది. నాకోసం ఎంతో కష్టపడి, నన్ను పెంచి పెద్ద చేయటానికి ఎన్నో తాపత్రయాలు పడిన అమ్మ, నాన్నల మనసును నొప్పించకూడదని ఈ ఉత్తరాన్ని అసలు మెయిలే చెయ్యలేదు. మంచో, చెడో వారికి తోచిన రీతిలో వారు పెంచారు. నేను బాగానే వున్నాను కదా! ఇవన్నీ చెప్పటం వలన లాభం ఏమిటి? తమ భావాలని దిద్దుకుని సరిగ్గా పెంచటానికి నా తర్వాత వేరే ఎవరూ లేరు కూడా కదా! వారి పద్ధతి నాకు నచ్చకపోతే దానిని నేను పాటించక్కరలేదు, అంతేకాని మాటలతో వారి మనసు నొప్పించటం ఎందుకు? అందుకే ఇది నాదగ్గరే వుంచేసుకున్నాను" అన్నాడు రాంబాబు మెల్లిగా.

"నాన్నా! చిన్నప్పటి నుండీ నాకు మీరు అన్ని విషయాలలోనూ పూర్తి స్వాతంత్యాన్ని ఎందుకు ఇచ్చారో ఇప్పుడు తెలిసింది. బాల్యం నుండీ మీరు పడిన మానసిక మధనం లోనుండి పుట్టిన వెన్నని నాన్నా నేను! అందుకే నాకు కలినరీ ఆర్ట్స్ లో ఆసక్తి వుందని చెప్పినపుడు నేనే ఆశ్చర్యం పొందేలాగా వెంటనే నన్ను కలినరీ స్కూలులో చేర్పించారు. తోటి ఇండియన్సు అంటూ వారితోనూ, వీరితోనూ, ఎవరితోనూ నన్ను పోల్చలేదు. ఏవిధమైన సాంఘిక ఒత్తిడులు కానీ, సాంఘిక స్టిగ్మాలు కానీ మిమ్మల్ని ఏమాత్రం బాధించలేదు. నాకు ఇష్టమైన చదువు చదివి ఇంత చిన్న వయసులోనే ఇవాళ మన సిటీలోకల్లా పెద్దయిన రెస్టారెంట్ లో ఛీఫ్ కుక్ ని అయ్యాను. నాన్నా! యు ఆర్ గ్రేట్! నేను కూడా నా పిల్లలని మీలాగే పెంచుతాను. వాళ్ళకి మార్గాన్ని చూపిస్తానే కానీ అదే మార్గంలో వెళ్ళమని కట్టడి చేయను. వారికి పూర్తి స్వాతంత్ర్యాన్ని ఇస్తాను. మీరే నాకు ఆదర్శం" అన్నాడు శ్రవణ్ కళ్ళ నిండా వాళ్ళ నాన్నంటే ప్రేమని, ఆరాధనని నింపుకుంటూ.

రాంబాబు ఎంతో తృప్తిగా కొడుకు వైపు చూసాడు. తన మనసులోని తపనలకి, ఇన్నేళ్ల తన తాపత్రయాలకి సరైన గుర్తింపు లభించింది అనుకుంటూ గట్టిగా నవ్వేసాడు. శ్రవణ్ ఆ నవ్వులో తన గొంతు కలిపాడు.

★★★★★

*ఈ రచన Telugu Association of Geater Scramento వారి TAGS Patrika లో కూడా ప్రచురిస్తునారట. మంచి రచనా, అందరు తల్లి దండ్రులూ ఆలోచించవలసిన కథా వస్తువు కాబట్టి మన తెలుగు జ్యోతి లో కూడా ప్రచురిస్తున్నాము. దీనికి అనుమతించిన TAGS వారికీ, రాధిక గారికీ కృతజ్ఞతలు.*

# అభినివేశం

**Tata Prabhakara Murthy**

నడక హొయల్లో ఎగిరే నీ
కురుల అలల్లో వలేసావ్
పాటకి నీ ఆటేలే, మరి
నా గుండె నేల కదిపేసావ్?

అడుగుల సడో అది
నా యెదలో నీ మువ్వల రవళో
జఘనపు కులుకో నీ నయనపు తళుకో
అభినయావేశ భంగిమాగంధాలు
ఎగసే ఈ కవితా కర్పూరాలో ..

వలపై వసంతాలు .. నీతో నిశాంతాలు
జతగా వనాంతాల నా ఆశల అనంతాలు
చుంబనోద్రేకాలు .. ఊహల ఉదంతాలు
పరిష్వంగ సుఖాలివి.. ఎపుడూ ఏకాంతాలు

హంసాస్య ముద్రలు కలల సాకారాలు
దృష్టి భేధాలు నును సిగ్గుల సంశయాలు
నవ రసాభినయాలు మన భావోద్వేగాలు
చిన్న మాటల్లో చెప్పలేని పొంగే సప్త సంద్రాలు

కళ్ళు కలిసీ కలవక, మాట కాస్త బెరుకుగ
భావపు వెల్లువ కట్టలు దాటే ముందర
నీ తలపుల దాగని రాతల,
తెలియని భాషల కూతల
చరితలన్ని చెప్పాలని, బేల గుండె విప్పాలని
సందేహాలన్ని దాటాలనీ
కొంత సేపు నిన్నాపాలనే అభినివేశం





**Lakshmi Nandiwada, M.D.**, is board certified in pediatrics and has been practicing in Manalapan for the last 30 years. Dr. Nandiwada believes in a holistic approach to wellness for children and teens, looking at the physical, mental, emotional and social issues that may affect your child's development. She has been voted the top pediatrician in the area by the Consumer Research Council of America and was awarded 5 Stars by Talk of the Town.

**Areas of Interest:**

- Routine Physical Exams
- Sports Physicals
- Preventive Care
- Adolescent Care
- Vaccinations and Flu Shots
- Teen Consults
- Behavioral Issues: ADD, ADHD, Obesity, Anxiety, Depression, Autism

**To schedule an appointment, please call 732-431-0505.**

**Meridian Medical Group – Pediatrics**
195 Route 9 South
Manalapan, New Jersey 07726

**Office Hours:**
Monday - Friday
8:30 a.m. - 5 p.m.
One Saturday per month:
9 a.m. -12 p.m.



**Lakshmi Nandiwada, M.D.**
Board certified in pediatrics

**Medical Training**
**Residency**
Charity Hospital at New Orleans, Louisiana
**Medical Degree**
Guntur Medical College, Andhra University, India

**Certifications**
Hypnotherapy
Reiki Therapy
Health and Nutrition Coach by IIN

Zocdoc
Available on Zocdoc
BookMyDoctorAppointment.com

K.Hovnanian Children's Hospital
AT JERSEY SHORE UNIVERSITY MEDICAL CENTER

Now part of the Hackensack Meridian Health family

# అరకు వ్యాలీ

## బొడ్డు శ్రీజ


అరకు వ్యాలీ ఒక ప్రసిద్ధ హిల్ స్టేషన్. ఇది దక్షిణ భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం జిల్లాలో, తూర్పు కనుమలలోని అందమైన ప్రదేశాల మధ్య ఉంది. అంతే కాక సాంస్కృతిక, సంప్రదాయ చరిత్ర కలిగి ఉంది. దక్షిణాన అత్యంత అందమైన హిల్ స్టేషన్ ఈ ప్రాంతం. ఇప్పటికీ పర్యాటక వ్యాపారీకరణ ద్వారా పాడవకుండా ఉంది. లోయ అందం టాలీవుడ్ చిత్రాలలో కూడా ప్రదర్శించబడింది. హ్యాపీ డేస్, డార్లింగ్ గులాబి వంటి సినిమాలు సాక్షికంగా ఈ లోయలో చిత్రీకరించబడ్డాయి. ఒక అందమైన హిల్ స్టేషన్ మాత్రమే కాకుండా, అరకు వ్యాలీ కాఫీ తోటలకి కూడా ప్రసిద్ధి చెందింది. చుట్టుపక్కల ఉన్న అనేక తెగల పునరావాసం కోసం కాఫీ తోటలు బాధ్యత వహిస్తున్నాయి. అరకు వ్యాలీ ఏడాది పొడవునా మితమైన వాతావరణాన్ని కలిగి ఉంటుంది. అరుకు లోయలో ట్రైబల్ మ్యూజియం, టైడా, బొర్రా గుహలు, సంగ్ద జలపాతం పద్మాపురం బొటానికల్ గార్డెన్స్ వంటివి సందర్శించడానికి ఆసక్తికరమైన స్థలాలు ఉన్నాయి. అయినప్పటికీ, అరకు వ్యాలీ లోని ఆకర్షణలలో ఎవరూ మిస్ అవ్వకూడదు, అప్పుడే సందర్శకులు ఈ ప్రాంతం చరిత్ర సంస్కృతిని బాగా అర్థం చేసుకుంటారు.

నా పేరు శ్రీజ బోడు నా వయస్సు 12 సంవత్సరాలు. నేను భారతదేశంలో జన్మించాను కాని 5 నెలల వయస్సులో ఉన్నప్పుడు U.S. కి వచ్చాను. వేసవిలో ప్రతి రెండు సంవత్సరాల కొకసారి భారతదేశంలో నా కుటుంబం మా ఫ్రెండ్స్ కుటుంబ సభ్యులను సందర్శించడానికి వెళ్తాము. మేము ఈ సంవత్సరం అరకు వాలీను సందర్శించాము. మేము 2 రోజులు హరితా హిల్ రిసార్ట్స్ లో బస చేసి అరకు వ్యాలీ యొక్క అందమైన సహజ వాతావరణం చూడటం జరిగింది. మేము మొదట సందర్శించిన ప్రదేశం పద్మాపురం బొటానికల్ గార్డెన్స్ (పద్మావతి గార్డెన్స్ అని కూడా పిలుస్తారు). ఈ నమ్మశక్యం కాని పర్యాటక దృశ్యం. అన్యదేశ పూల చెట్లు అరుదైన జాతులు కలిగి ఉన్న ఒక ఉద్యాన వనం ఉంది. ఈ ఉద్యాన వనాలలో మరొక ముఖ్యమైన ఆకర్షణ బొమ్మల రైలు, పిల్లలు పెద్దలు కూడా ఆనందిస్తారు. పర్యాటకులకు మొత్తం ప్రాంతం పర్యటనను ఇవ్వడానికి తోటల్లో తిరుగుతుంది. ఈ వనం విశ్రాంతిని పచ్చదనం ఆహ్లాదించే ఒక మంచి నడక ఇస్తుంది. గార్డెన్స్ పిల్లల కోసం ఆట స్థలం ఇతర కార్యకలాపాలకు పెద్ద బహిరంగ ప్రదేశమును కూడా అందిస్తాయి.

తరువాత మేము వెళ్ళిన ప్రదేశం గిరిజన మ్యూజియం, ఇది మా హోటల్ నుండి కొద్ది దూరంలో మాత్రమే ఉంది. ఈ స్థలం లోయలో శాంతి సామరస్యాన్ని కలిగి ఉన్న అనేక తెగల రోజువారీ జీవితాలపై ఒక అంతర్దృష్టిని అందిస్తుంది. ఈ మ్యూజియంలో గిరిజన ప్రజల జీవితపు మట్టి బొమ్మలను గుర్తించవచ్చు. ప్రతి గదిలో వేర్వేరు బొమ్మలు వాటి రోజువారీ జీవనశైలిని తమ సొంత మార్గంలో చిత్రీకరిస్తాయి. శిల్పాలతో సహా అన్ని కళాకృతులు మ్యూజియంలో సరైన రీతిలో ప్రదర్శించ బడ్డాయి, తద్వారా మనకు తెగ లు వారి ఆచారాల గురించి మరింత అవగాహన వస్తుంది. నగలు, వేట సాధనాలు, సామానులు, కిచెన్ ఉపకరణాలు మొదలైన అనేక కళాకృతులు ప్రదర్శించ బడ్డాయి. అక్కడ ఇప్పుడు బహుమతి దుకాణాలలో మీరు ఎంచుకోవడానికి అనేక అందమైన చేతితో చేయబడిన కళాకృతులను అమ్ముతున్నారు. ఈ మ్యూజియం చారిత్రాత్మకం కాకపోయినప్పటికీ, పట్టణ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించిన గిరిజనులను ప్రదర్శిస్తున్న ఈ మ్యూజియం ఒక ముఖ్యమైన భాగం.

అంతిమంగా, మేము బొర్రా గుహలకు కూడా వెళ్ళాము. ఈ గుహలు భారతదేశంలో అతిపెద్ద గుహలలో ఒకటిగా ఉన్నాయి సముద్ర మట్టానికి సుమారు 2313 అడుగుల ఎత్తులో ఉన్నాయి. ఈ గుహలు అందమైన స్పెలోతీమ్స్ (ఖనిజ నిక్షేపాలు, ఇవి గుహలోని లోపలి భాగంలో రెండో పొరను ఏర్పరుస్తాయి సాధారణంగా సున్నపురాయి నుంచి తయారు చేయబడతాయి). ఈ గుహలలో అందంగా ఆకారాలు కలిగిన స్టాలగ్మేట్స్ స్టలాక్టైట్స్ ఉన్నాయి. బోరా గుహలు కర్టిక్ సున్నపురాయితో తయారు చేయబడ్డాయి, ఇవి 80 మీటర్ల లోతైనవి. తద్వారా బోరాలను దేశంలోని లోతైన గుహలుగా చేస్తాయి. లోపలి గుహలు చాలా ప్రత్యేకమైన ఆకృతులతో చాలా ఆసక్తికరంగా ఉంటాయి, ఇది నిజంగా అందంగా కనిపించేలా చేస్తుంది. అరకు లో దాదాపుగా అందరి పర్యాటకులకు ఇష్టమైన స్థలాలలో ఇది ఒకటి.

అరకు వాలీ తప్పక సందర్శించవలసిన పర్యాటక ప్రదేశం. మీరు భారతదేశానికి వెళ్ళినప్పుడు, ప్రత్యేకంగా వైజాగ్ కు వెళ్తే, మీరు ఈ స్థలాన్ని సందర్శించండి. ఇది ప్రపంచంలోని అతి తక్కువ కాలుష్యం తో, సంరక్షించబడిన స్థలాలలో ఒకటి. ఈ సంవత్సరం భారతదేశం నా పర్యటన నా అభిమాన భాగంగా ఉంది. పచ్చదనం, కాఫీ పర్యాటక ఆకర్షణలను ప్రేమించే ఒక వ్యక్తి అయితే ఇది మీకు ఉత్తమ స్థలం, అరకు వ్యాలీ.



## Telugu Fine Arts Society
### Event Accounts (2018 - 2019)

| Event Organized | Income | Expense | Profit/(Loss) |
|---|---|---|---|
| Sangeetha Vibhavari (June 24, 2018) | $3,300 | $ 3,273 | $27 |
| Summer Picnic (Aug 19, 2018) | $1,590 | $2,700 | ($1,110) |
| Summer Sports Competitions | $3,330 | $1,850 | $1,480 |
| Cultural Competitions | $2,560 | $1,400 | $1,160 |
| Telugu Jyothi (Diwali/Ugadi) | $8,550 | $5,200 | $3,350 |
| Diwali Celebrations (Nov 18, 2018) | $44,300 | $43,800 | $500 |
| Sankranthi Celebrations (Jan 27, 2019) | $3,600 | $3,900 | ($300) |
| Trimurthy Day* (March 31, 2019) | $2,600 | $3,360 | ($760) |

* not fully finalized yet

### సంక్రాంతి వంటల పోటీలు – చిత్ర మాలిక












# కడుపు చేటు – కథ

రచన : కొమరవోలు సరోజ

అది ఫిబ్రవరి నెల కావటంవల్ల టెంపరేచర్ మైనస్ యిరవై ఒకటి దాటింది. అదృష్టవశాత్తు పవన స్వాములవారు ఇంకా విజృంభించలేదు. మంచు మాతంగి గారు చక్కటి తెల్లని సన్నజాజుల్లాంటి స్నో చల్లటం వల్ల భూదేవి గారు స్వచ్ఛతకు ప్రతీకగా తెల్లని, పల్చని తివాచీ పరుచుకున్నట్లు ఆహ్లాదంగా వున్నారు .

భోజరాజు గారి ఇంట్లో మాత్రం మార్తాండుడు తన ప్రతాపం చూపిస్తున్నాడేమో ! అన్నట్లు సంభాషణ కొంత వేడిగా –మరి కొంత వాడిగా సాగుతోంది.

"అయితే... మమ్మల్ని ఇండియా వెళ్లిపొమ్మని చెప్పదల్చుకున్నావన్నమాట!"

అల్లిబిల్లిగా అలుముకుంటున్న ఆలోచనలూ! జీరబోయిన గొంతు ఏ క్షణాన్నైనా స్నానభ్రంశం కలగడానికి సిద్ధంగా వున్న కన్నీళ్ళూ, వెరసి సోఫా లో ఓ మూల ఒదిగి కూర్చున్న జనార్ధనమ్మ. ఆమెకు కొద్ది దూరంలో మరొక సోఫా లో స్థితప్రజ్ఞుడిలాగా సార్ధకనామధేయుడు అర్జునరావు గారు, ఎదురుగా లవ్ సీట్లో వారి ఏకైక కుమారుడు భోజరాజు. ఆ రోజు వారి సంభాషణ కెనడాలో ఉండాలా! లేక ఇండియా వెళ్లాలా! అనే అంశం మీద చర్చ, ఇంకా వాదోపవాదాలు జరుగుతున్నాయి. కోడలు దక్ష అత్తగారికీ, మామగారికీ, భర్తకూ టీ ఇచ్చి... తనూ ఓ కప్పు టీ తాగి మేడ మీదకి వెళ్లిపోయింది తన పని చూసుకుంటూనే. నిమిత్తం పిల్లలు కుశాలి, కరుణ వాళ్ళ రూమ్ లో టీవి చూస్తున్నారు.

"అవును, నా ఉద్దేశ్యం అదేనమ్మా!"

"వున్నది నువొక్కడివి, నువ్వు బ్రతికి బట్టకడితే చాలని కోటి దేవుళ్లకు మ్రొక్కా కదరా, నలుగురు పుట్టిపోయాక నట్టిల్లు బంగారం చేశావని మురిసి పోయాం కదరా నాయనా !

నిన్నొదిలిపెట్టి నేనుండలేనురా !"

కొడుక్కి దూరంగా వెళ్ళటం ఆమెకు పిడుగు పడి అఘాతంలోకి నెట్టేస్తున్నట్లు తీవ్రమైన వేదన వ్యక్తమైంది.

"అమ్మా ఇక్కడుండి మీరేంచేస్తున్నారో చెప్పండి. పొద్దున్న లేచినదగ్గరనుంచి సుప్రభాతం, తెలుగు పాటలు, తెలుగు వార్తలు, తెలుగు సంప్రదాయం, తెలుగూ తెలుగూ. ఇక్కడున్నారన్న పేరే కానీ, ఈ దేశం గురించి, చుట్టుపక్కల ఏం జరుగుతోంది, ఏమిటి ఇత్యాదులు ఏమీ మీకక్కరలేదు. నిద్ర లేస్తూనే మీ మనస్సంతా ఇండియా లోనే ఉంటుంది. మీలాంటి వాళ్ళు ఆంధ్ర లో ఏ చిన్న వూళ్ళోనో ఉండవలసిన వాళ్ళు. మీ శరీరాలు ఇక్కడ వున్నా మీరు ముఖ్యంగా నువ్వు మానసికం గా అక్కడే వున్నావు. రోజు ఇడ్లీ, దోశ, పూరీలు పులిహోరలూ పండుగలకు కజ్జికాయలు, కాజాలు, బొబ్బట్లును ఎందుకివన్నీ! ఇహ చీరల సంగతికొస్తే ... చీరాల నేత, వెంకటగిరినేత అంటూ, ఉతికి బేస్మెంటంతా మర్రి చెట్టు ఊడలు దిగినట్లు ఆరేస్తావు, నాకు మీ పద్ధతి నచ్చటం లేదు........."

"పోనీ వేరే ఉంటాం"

"మీకొచ్చే పెన్షన్ డబ్బులు చాలవు"

"ఐతే........ మీ బేస్ మెంట్లో ఒక చిన్న వంటిల్లు కట్టించు"

"ఎందుకూ! పూరీలు, గారెలూ వేయించి, ఇల్లు తగలబెట్టి...... మమ్మల్ని ఈ చలిలో వీధిలోకి లాగాలనా!......."

ఎంతమాటన్నావురా? ఆక్రోశించింది మాతృహృదయం.

అంతటితో ఆపలేదు వారి పుత్రరత్నం మిమ్మల్ని గుళ్ళకీ గోపురాలకి తిప్పే శక్తి నాకులేదమ్మా అదీ కాక మాఇద్దరికి వచ్చే జీతం మాకుటుంబానికి బొటాబొటిగా సరిపోతుంది, హైదరాబాదులో నా స్నేహితుడి తల్లితండ్రులు "సాకేత్రాణం" అనే వానప్రస్తంలో ఉంటున్నారు, మీరూ అట్లాంటి చోటెక్కడైనా ఉంటే మంచిది".

ఆలోచించుకోండి, నిర్ణయించుకోండి అన్నట్లు అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయాడు సుపుత్రుడు .

అర్జునరావుగారు కూర్చున్నచోటునుండి ఇసుమంత కూడా కదల్లేదు సరికదా చేతిలోని న్యూస్ పేపర్ని వదలనూలేదు .

జన్నమ్మ కళ్ళనుండి జారిన కన్నీటి,బొట్లు ముడుతలు పడ్డ ఆమె చెక్కిళ్ళమీదకి జాలువారాయి, దుఃఖం కెరటంలా పొంగుకొచ్చింది.

★★★★★★

కాలప్రవాహంలో కలసిపోయాయి నాలుగునెలలు భోజరాజుకీ అతని భార్యామణికి సోమవారంనుండి శుక్రవారంవరకూ ఉద్యోగాలూ, పిల్లలూ, స్కూళ్లు హోంవర్కులూ శనివారం పోరగాళ్ల స్విమ్మింగు, కరాటే, గ్రోసరీ షాపింగ్ సాయంత్రం పార్టీ, ఆదివారం ఆలశ్యంగా నిద్రలేవటం, ఇల్లు శుభ్రం చేసుకోడం ఇత్యాదులు.

జన్నమ్మ వంట వారిద్దరికి మాత్రమేప్రారంభమైంది .

కొడుకూ కోడలూ పిల్లలకి నచ్చే వంటలని చెప్పి పాస్టాలు, చికెన్ బర్గర్లూ ఆమ్లెట్లు మొదలుపెట్టారు.

వెల్లుల్లి వాసనే పడని ఆ దంపతులకి ఇవన్నీ భరించటం కష్టంగానే ఉన్నప్పటికీ పుత్ర వాత్సల్యం పేగు బంధం వారిని కట్టి పడేసింది .

కొడుకూ కోడలూ గతంలోకంటే మరి కాస్త ముభావంగా ఉంటున్నారు పిల్లలిద్దరూ కూడా ముందు మాదిరి చనువుగా మెలగటంలేదు. బాధపడినా, ..... వాళ్లు తల్లిమాట

వినటమే న్యాయం అని సరిపెట్టుకుంది జన్నమ్మ అని పిలువబడే జనార్ధనమ్మ. కానీ రోజురోజుకీ పెరిగే వయస్సులాగే దిగులు కూడా అధికమైపోతోంది .

గతం శోకం భవిష్యత్ భయం వర్తమానం వర్రీ అనుకుని విరక్తిగా నవ్వుకుంది .

గడియొక యుగంగా గడుపుతోంది .

అర్జునరావుగారు నిమ్మకు నీరెత్తినట్లు, మిన్నువిరిగి మీదపడ్డా చలించని చందంగా అహర్నిశలూ ఏదో ఒక పుస్తకం పట్టుకుని కూర్చుంటారు.

ఇంక రాత్రికాగానే జన్నమ్మ వెక్కివెక్కి ఏడవటం, ముక్కుచీదటం గొంతుజీరబోవటం...... "ఇదిగో నేను ఏడుస్తున్నా, వినపళ్ళేదా..." అని ఆమె అనటం" ఐయితే ఏంచెయ్యమంటావే నన్నూ నీతోపాటు ఏడవమంటావా అంటూ ఆయన విసుక్కోవడం కూడా పరిపాటైపోయింది .. ఎటొచ్చి ఈ మధ్య కాలంలో శృతి మించటంవల్ల ..... ఒకరోజు రాత్రి మంచి నిద్రలోవున్న భర్తను రెండు చేతులతో కుదిపి మరి లేపి "ఇంక ఇక్కడ ఉండటం నావల్లకాదు, వెళ్ళిపోదాం" అంటూ దుఃఖం కట్టలు తెంచుకోగా, బావురుమంటూ పసిపిల్లలా ఆయన భుజం మీద వాలిపోయింది. ఆయనకూడా చంటిపిల్లను సముదాయించినట్లే పొదివి పట్టుకుని.... "నువ్వేగా కొడుకు దగ్గరకెళ్ళి ఉండాలని ఉబలాటపడి, ఆ వున్న ఒక్క కొంప అమ్మి ఇక్కడికొచ్చేదాకా నన్ను నిద్ర పోనివ్వకుండా దుంపతెంచి గంపకెత్తావ్ చాలా సందర్భాల్లో కొడుకు మాటలతోనూ, కోడలు చేతలతోనూ వెళ్లిపొమ్మని చెప్పినా నీలో వీసమెత్తు కూడా కదలికలేదు... ఇప్పుడెళ్లి ఎక్కడుంటాం!

నీకూ నీవారు లేరు నాకూ నా వారులేరు అన్న పాటల్లేవుంది మనజీవితం, కనీసం ఒక్క ఆడపిల్లనన్నా కన్నావుకాదు"

"అది నాతప్పా? ......"

"ఇప్పుడాసోదెందుకులే కాని ఎవరింట్లోవున్నా ఏవో చిన్నాచితకా స్పర్ధలు రాకమానవు సర్దుకుపోవటం అలవరచుకోవాలి లేనిపక్షంలో ఎవరికి వారుండగలగాలి, రోడ్డుకు కుడిపక్కనైన నడవాలి లేదా ఎడంవైపైనా నడవాలి, ఏపక్కగాను నడవను, మధ్యలో నడుస్తానంటే చెల్లదు"

"మీకేం బాధలేదు, ప్రేమాలేదు, అన్నీ నాకేగా!"

ఇదిగో ఇంకెప్పుడూ ఈ సోది నాదగ్గరెత్తకు, వెళ్లిపోవాలని గట్టిగా నిశ్చయించుకుంటే చెప్పు, రేపే వెళ్ళిపోదాం .

మనతిప్పలు మనంపడదాం, అద్దెఇంట్లో ఉండి ...... వచ్చే ఆ కొద్దిపాటి పెన్షన్ తో సర్దుకుందాం, స్థలం ఉన్నంత లోనే కాళ్ళు ముడుచుకోవాలి.

మనిద్దరికీ టిక్కెట్లకు సరిపడ డబ్బు నాదగ్గరుంది, ఊరికే ఆలోచించి నీబుర్ర బద్దలు కొట్టుకుని, నాబుర్ర బద్దలు కొట్టక, హాయిగా పడుకుని నిద్రపో, లేకపోతే, అదుగో ఆపుస్తకాల షెల్ఫ్ లో పిలకావారి ప్రాచీన గాథా లహరిది, అందులో సిధార్థన్వేషణ కథ చదువు, వాస్తవాలు గుర్తిస్తే చాలు, ఎన్ని పుస్తకాలు చదివినా ఏం ప్రయోజనం !

ఆచరించటం అలవర్చుకోవాలి ఈ వయస్సులో ...... "

"మీతో చెప్పాను చూడండి నా బుద్ధి లేనితనాన్ని తిట్టుకోవాలి ...."

"ఉక్రోషంగా మాట్లాడటంకాదు, అబ్బాయి అన్నవాటిల్లో నిజానిజాలెంత?

నేను తొమ్మిది నెలలు మోసాను, కష్టపడి కని పెంచాను అని నువ్వు తెగ గింజుకుంటుంటే .... ఎవరు కనమన్నారు ? అని వాడన్నాడు, ఆ మాటలవల్ల ఆరోజు నుండీ వాళ్ళకీ మనకీ మధ్య దూరం మరింత పెరిగిందే కానీ ...... ఒరిగిందేమీలేదు.

కాలమనే ప్రవాహంలో కలిసిపోయాయి మరో రెండు నెలలు బ్రిటీష్ ఎయిర్వేస్ విమానంలో పక్క పక్క సీట్లలో సీట్ బెల్ట్ వేసుకుని కళ్ళు మూసుకుని కూర్చున్న ఆ వృద్ధ దంపతులు ఎవరి ఆలోచనల్లో వాళ్ళుండిపోయారు.. అభావంగా వుండిపోయిన కొడుకూ, కోడలి ముఖ కవళికలు, పిల్లల అమాయకమైన నవ్వు ముఖాలు వారి కళ్ళముందు సినిమాలా కదుల్తున్నాయి... 'పిల్లలు పెరిగారు, మీఅమ్మా నాన్నల అవసరం మనకికలేదు అనవసరమైన బర్డెన్, వాళ్ళనింక ఇండియా పంపిచేద్దాం' అని కోడలనటం.......

'అదికాదు దక్షా! నేనొక్కణ్ణే కదా! నాన్నగారికి ఆస్తిపాస్తులేం లేవు,నీకు తెల్సుగా! చిన్న వుద్యోగంతోనే సంసారం నెట్టుకొచ్చారు.

కష్టపడి నన్ను ఎం సి ఎ చదివించారు... "

"సో వాట్! నేను మాత్రం బి సి ఏ చదవలేదా ! ఒక్కడే కొడుకున్న సంబంధం ససేమిరా వద్దన్నా, మా అమ్మ వినలేదు,

నేను మా అమ్మనీ, చెల్లినీ కెనడాకు తీసుకురావాలి, చెల్లికి చదువూ, పెళ్ళీ అన్ని చేయాలి. మా నాన్నగారు పోతూపోతూ ఆ బాధ్యత నాకప్పగించారు ... మీరు నా మాట విన్నారా సరే ! లేదా ! నేను పిల్లల్ని తీసుకుని వెళ్ళిపోతాను" అని బెదిరించటం, వాదోప వాదాలు అడపా దడపా అర్జునరావు దంపతులు వినటం జరగకపోలేదు.

కొడుకు తన స్నేహితుడు హైదరాబాద్ ఎయిర్ పోర్టుకి వచ్చి రిసీవ్ చేసుకుని, వాళ్ళఇంటికి తీసుకు వెళ్తాడని అక్కడ నాలుగు రోజులుండి ఆలోచించుకోవచ్చని చెప్పాడు.

లండన్ హిత్రో ఎయిర్పోర్టు లాంజ్ లో కూర్చుని కనెక్టింగ్ ఫ్లైట్ కోసం వెయిట్ చేస్తున్న సమయంలో కొడుకు చదువు కోనేందుకు ఇచ్చిన పుస్తకం తెరిచారు అర్జునరావు గారు. అందులోనుండి కొడుకు ముత్యాలవంటి చేతివ్రాతతో

వ్రాసిన వుత్తరం జారిపడింది. ఉత్తరం చదివి ఆయన అవాక్కవలేదు కానీ దానికి జత పరచిన ఇంటర్నేషనల్ మనియార్డర్ మూడు లక్షలది చూసి అవాక్కయ్యారు .

జన్నమ్మ వుత్తరం చదవసాగింది నీటితో నిండిన కళ్ళను పమిట కొంగుతో తుడుచుకుని మరీ.

అమ్మా, నాన్నలకు నమస్కారం, నన్ను క్షమించమని. అడిగే అర్హత కూడా నేనేనాడో కోల్పోయాను. అలివికి మాలిన ఆలిని కట్టుకున్న వాడి పాట్లేమిటో "స్వానుభవమున చాటు సందేశం" బ్రహ్మ రాక్షసి లాంటిదాన్ని నాకు కట్టబెట్టారని మిమ్మల్ని నిందిచటంలేదు, ఎవరి కర్మకు ఎవరూ కర్తలు కాదు . ఒక విధంగా కేవలం నా అసమర్థత, చేతగాని తనం. నేనన్న మాటలు మిమ్మల్ని నొప్పించే ఉద్దేశ్యంతో అన్నవి కాదని, మీ కడుపున పుట్టి, మంచితనానికి మారుపేరైన మీ పెంపకంలోనే పెరిగిన నేను మరీ అంత దుర్మార్గుణ్ణి కాదమ్మా.

కేవలం నాభార్య అనబడే మహా మేధావి మౌత్ పీస్ ని మాత్రమేనని, ఆ విధంగా ప్రవర్తిస్తేకాని మీకు నామీద ప్రేమ కొంత శాతం తగ్గి ఆ స్థానంలో ఏవగింపు చోటు చేసుకోవాలని, నా ఆలోచన అని మీరు గ్రహిస్తే నేను ధన్యుణ్ణి .. ఎక్కడున్నా మీరు ప్రశాంతంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష .. ఉద్యోగం రావటం అతికష్టం

పోవటం బహు తేలిక, పెళ్లి చేసుకోటం మహా సులభం ఆ ఊబిలోనుండి బయటపడటం' విజయమో ! వీర స్వర్గమో ! ఈ ఉత్తరం వ్రాస్తుండగానే ..... టీ టీ డీ వారి ఛానల్లో మహానుభావులు చాగంటి వారి ప్రవచనం వస్తోంది, పోతన గారి కవిత్వం ఒక్కొక్క పలుకు మంచి గంధపు పరిమళం బంగారపు ముద్దలు.

"చేతులారంగ శివుని పూజించ డేని
నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని
దయయు సత్యంబుగా తలవడేని
కలుగ నేటికీ తల్లుల కడుపుచేటు"

పద్యం హృద్యంగా వస్తున్నది, చాగంటివారు ఒకొక్కపదాన్ని విడతీసి,,,,బిడ్డకు జన్మ నివ్వటానికి తల్లి పడే బాధ, ఒకొక్క పరిస్థితుల్లో ఏ రకంగా ఉంటుందో ఆ బాధను తల్లి ఎంత ఆనందంగా అనుభవిస్తుందో, నాలాంటి పామరులక్కూడా అర్ధమై శరీరం పులకరిస్తోదంటే, అతిశయోక్తి కాదు. భగవంతుడు తనకు మారుగా సృష్టించిందే "అమ్మ" అమ్మ అనే పిలుపులోనే వుంది అనంతమైన మాధుర్యం. మీరు తిరుపతిలో నివాసమేర్పర్చుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం.. మీరు బాగా ఆలోచించుకుని నిర్ణయించుకోండి... అమ్మ, నాన్న అనే అదృష్టపు అమృత భాండాన్ని దూరం చేసుకుంటున్న మీ నిర్భాగ్యుడైన కుమారుడు భోజరాజు ".

★★★★★★

హైదరాబాద్ రాజీవ్ గాంధి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి, కస్టమ్స్ చెక్ అయినతర్వాత భోజరాజు స్నేహితుడు కృష్ణగోపాల్ని కల్సుకున్నారు అర్జున రావు దంపతులు. అతను వారి లగేజ్ ట్రంకులో సర్ది వార్ని కార్లో కూర్చోమని చెప్పాడు. కారు మెల్లిగా ట్రాఫిక్లో నడుస్తూ....... బేగంపేటలోని సుముఖ అపార్టుమెంట్ బిల్డింగ్ ముందాగింది, వాచ్ మాన్ సామాన్లు తీసుకెళ్లి మూడవ అంతస్తులోవున్న కృష్ణ గోపాల్ అపార్టుమెంట్లో పెట్టాడు. వారు ముగ్గురు, ఎలివేటర్ లో వెళ్లారు. కృష్ణ భార్య లలిత బ్రేక్ ఫాస్టుకి ఇడ్లీ, ఉప్మా చేసింది.

సమయం ఉదయం ఎనిమిది కావటంతో స్నానం వగైరాలు ముగించి బ్రేక్ ఫాస్ట్ చేసారు. కృష్ణ, లలితల ఆదరణతో నాలుగురోజులు ఇట్టే గడిచిపోయాయి

జన్నమ్మ, అర్జునరావులు తిరుపతి వెళ్ళడానికీ అక్కడ తరిగొండ వెంగమాంబ అన్నదానకేంద్రంలో వాలంటీర్లుగా పనిచేయడానికి, చేతనైనంత వరకు శ్రీవారి పాదసేవ చేయాలని ఘంటాపథంగా నిశ్చయించుకున్నారు. కృష్ణగోపాల్, లలిత కూడా వీరి నిర్ణయం ఆచరణ యోగ్యమైనదని భావించారు. భగవంతుడు కొడుకు వాక్కు రూపంలో ఇహలోక భవబంధాలనుండి తమకు విముక్తి ప్రసాదించాడని, తమ శేష జీవితం శేషాద్రి వాసుడి పాదాల చెంత గడపబోతున్నందుకు నిండు మనసుతో తృప్తిగా గుండెలనిండా గాలి పీల్చుకున్నా రా దంపతులు. ★★★






## Mithra Shenoy

*Why Should You Choose Mithra?*

- Over 15 years of experience in Mercer & Middlesex County
- Superior level of service & Innovative Marketing Strategies
- Excellent Negotiation Skills

**Proud Recipient of NJAR Circle of Excellence Awards since 2010**



**609-933-9312**

**mshenoy05@gmail.com**

"Mithra can find the perfect home to fit every budget and lifestyle "

Gloria NILSON & co
REAL ESTATE

# స(శ)హ జీవనం

## భాగవతుల కృష్ణారావు

"సుక్కా! ఓ లమ్మి సుక్కా"

తండ్రి అరుపు విని, కొద్ది దూరంలో కుందేలు పిల్లలా గంతులేస్తూ, తనలోతనే ఆడుకుంటున్న పదేళ్ల చుక్క పరిగెత్తి తండ్రి దగ్గరకు వచ్చి- "ఏట్రయ్యా" అంది. "బేగి పత్తల్లీ. ఎల్లాల" అన్నాడునారిగాడు.

చుక్కకి అర్థమయింది. గబగబా తను చేయాల్సిన పనులు చేయసాగింది. నారిగాడు మున్సిపాలిటీ వారందజేసిన అనాథ శవాలకు దహనసంస్కారాలు చేస్తాడు. వారిచ్చిన డబ్బులతో తండ్రి, కూతురు బతుకు వెళ్లదీస్తారు. నారిగాడనబడే నారాయణ ఏడేళ్ల వయసులోనే తల్లి, తండ్రిని పోగొట్టుకుని అనాథ గా మిగిలిపోతే, అతడి మేనమామ చేరదీసి సాకేడు. కూతుర్ని కని భార్య కన్నుమూస్తే నారిగాడితో పాటు ఆమెనీ ముద్దుగా నే చూసుకుని మురిసిపోయేవాడు. అయితే కూతురికి పధ్నాలుగేళ్ల వయసపుడు పాము కాటుకు గురై మరణించాడు. అప్పటినుండి నారిగాడు ఆపిల్లకి అన్నీ తానై బాసటగా నిలబడ్డాడు. ఆస్తి లేదు...గుడిశ తప్ప నాది అన్నది మరేదిలేని ఆపేద జంట చాలా కష్టాలు పడ్డారు. పెద్దయ్యాక తనే ఆమెని పెళ్ళి చేసుకున్నాడు. పంటకూలీ. తాపీపని, యితర కూలీపన్లన్ని చేసేవాడు. ఏడాది గడిచేసరికి చుక్క కడుపులో పడింది. చుక్క చక్కగా చక్కని చుక్కలాగే వుంటుంది. అందుకే చుక్క అనిపేరు పెట్టారు. పిల్లకి ఏడాది నిండేక నారిగాడి భార్య కూడా తనచేతనైన కూలిపనులు చేసేది. వాళ్లిద్దరికి చుక్కంటే ప్రాణం. వీలయినంతలో దాన్ని అల్లారు ముద్దు గా పెంచాలనే వాళ్ల తాపత్రయం. అయితే పయినున్న వాడు మళ్ళీ వీళ్లని చిన్నచూపు చూసేడు.

నోరు తిరగని జబ్బొచ్చి నారిగాడి భార్య కన్నుమూసింది. అంతే నారిగాడి ప్రపంచం తలకిందులు అయింది. తనతోపాటు యిన్నాళ్లు సహజీవనం సాగించిన ఏకైక సహచరి దూరమవడం తట్టుకోలేక పోయాడు.

పైగా పసిదాని భారమొకటి. ఒక్కతినీ వదిలి ఏ పని చేయాలనుకున్నా కుదరదు. కంటికి కనపడని భగవంతుడి మీద పట్టరాని కోపం వచ్చింది. తన భార్య జబ్బు పడినప్పుడు పూరి జగన్నాధుని.. శ్రీకాకుళం సూర్యనారాయణ మూర్తిని.. సింహాద్రి అప్పన్నని.. అన్నవరం సత్యనారాయణ స్వామిని.. బెజవాడ కనకదుర్గమ్మని.. ఏడుకొండల వెంకన్నని పరిపరి విధాల వేడుకున్నాడు.. ప్రాధేయపడ్డాడు. అయినా ఏ దేవుడు, దేవతా కనికరించలేదు. డబ్బున్నమారాజుల్నే తప్ప బీదా బిక్కి కంటికి ఆనరని నిరూపించాడు.

'సిన్నప్పుడే అమ్మ, అయ్య నాకాక్కుండా సేసీసినావు. పోనీ మావకాడేనా వుందామంటే అరిజెంటుగా పావుసేత సంపించేసేవు. సిన్నగుంటని నాకంటించీ సి తమాసజేసేవు. దరిద్దరంలో బతకమని శాపాకారాలెట్టేసి, నీ మట్టుకు నువ్వు పామ్మీద సల్లంగ లచ్చిందేవమ్మోర్ని పక్కన కూకుండ బెట్టుకుని తొంగుండిపోనావు. నానేటి జెయ్యాల? నాకెవుడు దిక్కు? యీ గుంటేగనక నేకపోతే నాను కూడా ఏ నుయ్యో గొయ్యో సూసుకునీవోణ్ణి. రా.. ఒక్కపాలి కిందికొచ్చి దిగి సూడు.. నాను, నా అసుమంటోళ్లు ఎన్ని కవుకులు పడ్తన్నవో,..' ఇలా ఎన్నిసార్లో దేవుడికి మొర బెట్టుకున్నాడో లెక్కా జెమా లేదు. నిజంగా దేవుడు దిగొస్తే ఒక్క గుద్దు గుద్దేయగలిగినవాడిలా తయారయ్యాడు. అలాంటి సమయంలోనే పట్నంలో మున్సిపాలిటీ లో పన్జేస్తున్న నారిగాడి దూరపు బంధువు దేవుడి రూపంలో వొచ్చి నారిగాడ్ని పిల్లతో సహా పట్నం తీసుకుపోయి దగ్గరుంచుకుని అనాథ శవాలని తగలెట్టే పన్లో ప్రవేశ పెట్టేడు. అయితే ఈ పన్లో నారిగాడి కి మందలవాటయింది. అయితే చుక్కని మాత్రం కంటికి రెప్పలాగే చూసుకునే వాడు. తనతో పాటే తిప్పుకునేవాడు. ఆపిల్ల కూడా తండ్రి ని వదలకుండా తిరిగేది. శవాలు,శ్మశానాలు ఆపిల్లని భయ పెట్టలేకపోయాయి. అక్కడే సమాధుల మధ్య ఆడుకుంటూ, తండ్రి కి అవసరమైన పనులు చేస్తూ వుండేది.

వున్నంతలో నారిగాడు కూడా పిల్లకి దేనికీ లోటు లేకుండా చూసుకునే వాడు. పనంతా అయ్యాక లెక్కగా తాగి, యింటికి వచ్చి పిల్ల కి అన్నంపెట్టి తను తినేవాడు. ఆ తర్వాత పడిన కష్టానికి సులువుగానే నిద్రపట్టడంతో హాయిగా నిద్రపోయేవాడు. "రయ్యోరయ్య! పద" చుక్క గొంతు విని గతం లోంచి వర్తమానంలో అడుగు పెట్టాడు. తోపుడు బండిలో నిన్న బస్టాండ్ దగ్గర చనిపోయిన వృద్ధురాలి శవం వుంది. శవ పరీక్షలు, పంచాయతి అయ్యే క అనాధగా నిర్ణయించి శవాన్ని దహనం చెయ్యమని నారిగాణ్ణి ఆదేశించారు. దాని ఫలితమే ప్రస్తుతం తండ్రి కూతుళ్ళ ప్రయాణం. మార్గశిర మాసం చలి. పొద్దున్నే మొదలయిన ముసురు మొండి చుట్టం లా వదలడం లేదు. చాలీచాలని బట్టలు చలినాపలేకపోతున్నాయి.

చుక్క చలికి వణుకుతోంది. అప్పటికే చీకటి నల్ల పరదాలు పరుచుకుంటున్నాయి. డబ్బున్న మారాజుల పిల్లలు హాయిగా స్వెట్టర్లు, వూలుకోట్లు వేసుకుని నీ సలి నన్నేటి సేస్తది అని లెక్కలేకండా తిరుగుతునారు. పొట్టి కురచ గౌను చేతుల్తో కిందకి లాక్కుంటు - "స.. సలె.. సలేస్తుందరోరయ్య" చుక్క మాటలు విని నారిగాడు-

*With Best Compliments from...*

# SIDDHENDRA
## KUCHIPUDI ART ACADEMY

**Swathi Atluri**
Artistic Director
732 429 2948
kuchipudi_usa@yahoo.com



**NJ, NY, CONNECTICUT AND PENNSYLVANIA**

"పోని బండిల కూకుంటావా" అన్నాడు. అలాగే అన్చెప్పి, బండిలో దూరి, శవం పక్కన సర్దుకుని కూర్చుంది. అయినా దిక్కుమాలిన చలి వణికించేస్తోంది పాపం .. పళ్ళు టకడక కొట్టేసుకుంటున్నయి. కాస్సేపాగి మరి కూర్చోలేక ఆపసిది .. ఆపువ్వులాంటి పిల్ల ... కల్మషాలెరుగని లేగదూడలాంటి పిల్ల ... గబుక్కున శవం మీద పరిచిన సైను బట్ట తీసి నిండుగా కప్పేసుకుని అంతటి తో ఆగక పక్కనే పడుక్కోపెట్టబడ్డ నిర్జీవ కళేబరాన్ని గట్టిగా కావిలించుకుంది. కూతురి సందడి వినపడక పోవటం తో వెనక్కి తిరిగి చూసిన నారిగాడి గుండె చెరువైంది. 'అనాధ రచ్చకా యింకా ఎన్ని కస్టాల సవుద్దరాలు సూపిత్తావు? ఒడ్డి కాసులోడా నా సిట్టి తల్లిని అసలెందుకు పుట్టిచ్చేవు? నా రు పోసీవోడు నీరు పోస్తాడంటారు గందా మరి మా కాలిపోతున్న బతుకుల్ని ఏ గంగాజెలం తో సల్లారుత్తావు? మాలాటోల్తో ఆడుకోడం నీ కాటలయితే అసుమంటాట్లు యేనికోసం సేస్తన్నావు?' ఇలా ఎన్నో జవాబు తెలియని ప్రశ్నలు ఆదేవదేవుణ్ణి..కరుణా సింధువుని .. సర్వవ్యాపి ని అడగాలనుంది. అతని కళ్లలో కారేది నీరు కాదు .. దేవుడు కూడ వెలకట్టలేని రుధిరాశ్రువులు..

మెల్లగా శవం మీద గుడ్డ తొలగించి, నిర్జీవ శరీరాన్ని అంటుకొని గట్టిగా కౌగలించుకుని పడుక్కున్న చుక్క ని కన్నీళ్లు తుడుచుకుని ప్రేమగా చూసేడు. ప్రాణం లేకపోయినా చలిలో తన చుక్క ప్రాణాలు కాపాడిన ఆ వృధ్దురాలికి మనసులో నే జేజేలు పలికేడు. బతికున్న వాళ్ల కన్నా చనిపోయిన ఆవృద్దురాలే ఆత్మీయంగా అనిపించింది. అప్పుడు .. దైవం మానుష రూపేణా .. అన్నట్టు ఎదురుగా వస్తున్న వ్యక్తి వీళ్ళని చూసేడు. దగ్గరగా వచ్చి, బండిలోకి తొంగి చూసేడు. కనపడ్డ దృశ్యం అతణ్ణి దిగ్భ్రాంతికి గురి చేసింది. అతనికి నలభై అయిదేళ్ళ వయసుంటుంది. అతనడిగిన వాటికి నారిగాడు జవాబులు తెలిసినంత వరకూ చెప్పాడు.




మిగిలిన విషయాలు అతను మున్సిపాలిటీ లో తెలుసుకున్నాడు. వారం రోజుల తరువాత నారిగాడి జీవితం పూర్తిగా మారిపోయింది. చుక్క గవర్నమెంట్ స్కూల్ లో జాయినయింది. నారిగాడు ఆ వ్యక్తి నడిపే సహాయ సంస్థ లో పనికి కుదిరాడు. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరో కాదు .. డిల్లీ లో గూంజ్ అనే ఎన్జీవో స్థాపించి వేలాది సహాయక చర్యలు చేపట్టి, మెగససే అవార్డు అందుకున్న అంశ్ గుప్తా. "అవేళ ..ఆ చలిలో.. నీ కూతుర్ని అలాశవంతో.. చూసి నా గుండె ద్రవించింది. ఆ దృశ్యం నే నెప్పటికీ మరిచిపోలేను" అంటాడాయన.

ఇప్పుడు నారిగాడి కి 'బగుమంతుడితో యిరోదం లేదని' వేరే చెప్పాలంటారా! ★★★

## కన్నకలము

తెలుగదేల అన్ననా మూలము తెలుగు
తెలుగు తల్లి నను కన్నతల్లి, తెలుగు వాడ నేను
తెలుగు జోలల ఊయలలూగినాను
ఆనాడే ఆవకాయరుచి మఱిగినాను

అమ్మయను కమ్మని మాట చిన్ననాటనే ముద్దుగ నేర్చినాను
అన్నమయ్య పాటల ఆనందము తెలిసినాను
సిద్దేంద్రుని కూచిపూడి నడకలు నేర్చినాను
నందమూరి నటన చూచి మైమరచినాను

జంటకవుల పద్యము 'సంతోషమ్ముగ' పాడినాను
ఇందుకలడందు లేడని సందేహము లేదు నాకు
వేమన పద్యమ్ముల చూడ చూడ రుచుల జాడ వేరని తెలుసుకున్నాను
సుమతి శతకపు నీతి నేర్చినాను

తెలుగుతనము నా మూలనున్న ధనము
తెలుగు మాట నేను ఆరగించుఅమృతము
తెలుగునేల పైన పుట్టకున్న నేమి
ప్రపంచ భాషలందు తెలుగు లెస్స

# సంక్రాంతి పోటీలు - ముగ్గులు


























# CENTER FOR KUCHIPUDI DANCE





## KUCHIPUDI, FOLK, FUSION DANCE CLASSES FOR ALL AGES AND LEVELS AT

- SOMERSET
- EDISON
- WEST WINDSOR
- MONROE
- BORDENTOWN
- SOUTH JERSEY
- KENDALL PARK



**CENTER FOR KUCHIPUDI DANCE**

**Artistic-Director : Indira Sreeram**

(A dance school with more than 20 yrs of experience in the Tristate)

For more info :please call or email: 732-476-8745 (cfkdance@gmail.com)

**http://www.kuchipudidancecenter.com**


UNDAVALLI
CONSTRUCTIONS
ఈ ఉగాదికి
ఫ్లాట్ అగ్రిమెంట్ చేసుకోండి.
ప్రతి నెల అద్దె పొందండి.
2 BHK, 3 BHK, 4 BHK &
4 BHK Duplex from 1200 SFT – 4160 SFT
LUXURY FLATS
APRERA
APPROVED
HAPPY
Ugadi
668 LUXURY APARTMENTS
On VJA - GNT National Highway at KAZA TOLL PLAZA
P
SRIVALLI
PRAVAS
Your Heaven on Earth
Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics/Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports
+1 314 256 9132 (USA), 88 22 77 8888 ( INDIA) sales@ucpl.io www.ucpl.io